Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 50 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం17-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

# ఒకే పేరుతో రెండు రైళ్లు..





## - ప్రజల ప్రాణాలు తీసిన అనౌన్స్‌మెంట్..

- రైళ్ల ప్రయాణంపై తారుమారు ప్రకటనలతో జనం హడావిడి
- 'ప్రయాగ్‌రాజ్' పేరిట ఒక ఎక్స్‌ప్రెస్, ఒక స్పెషల్ రైలు మరో కారణం
- 42 మెట్ల ఇరుకైన మార్గం కూడా దోహదం చేసింది

**న్యూఢిల్లీ :** ఓ అనౌన్స్‌మెంట్ ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటలో 18 మంది చావుకు కారణమయ్యింది. రైల్వే శాఖ ప్రాథమిక నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఈ ఘటన తరువాత ప్రయాగ్‌రాజ్ కుంభమేళా భక్తుల కోసం రైల్వే శాఖ నాలుగు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. అసలు ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు కారణమేంటి..? రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో ఏముంది..? ఈ వివరాలను తెలుసుకోండి..(ప్లాట్‌ఫామ్ మారిందన్న అనౌన్స్‌మెంట్ ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటకు కారణమని రైల్వే శాఖ ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ కోసం 14 నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై వేచి ఉన్నారు. ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావడంలో ఆలస్యమయ్యింది. అదే సమయంలో 12 నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై స్పెషల్ ట్రేన్ వస్తుందని ప్రకటన రావడంతో ప్రయాణికులు భారీ సంఖ్యలో అక్కడికి పరిగెత్తారు.. మెట్ల పై నుంచి జనం కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగినట్టు రైల్వేశాఖ ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 18 మంది చనిపోయారు. తీవ్రగాయాల పాలైన 18 మందికి ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది. గాయపడ్డ వారిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాటపై పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నుంచి వస్తున్న భక్తుల సంఖ్యను అంచనా వేయడంలో రైల్వేశాఖ అధికారులు ఘోరంగా విఫలమైనట్టు విమర్శలు వస్తున్నాయి. రైళ్ల రాకపోకలపై తప్పుడు అనౌన్స్‌మెంట్ తొక్కిసలాటకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. చివరి నిముషంలో ప్లాట్‌ఫామ్ మార్చడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. అంతేకాకుండా ఒకే పేరుతో రెండు రైళ్లు ఉండడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. వాళ్లను కంట్రోల్ చేయడంలో RPF సిబ్బంది విఫలమయ్యారు. వాస్తవానికి ఎక్కువమంది RPF సిబ్బందిని కుంభమేళాకు తరలించడంతో చాలా తక్కువమంది సిబ్బంది ఢిల్లీ స్టేషన్‌లో ఉన్నారు. తొక్కిసలాటపై ఇద్దరు సభ్యుల విచారణ కమిటీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఢిల్లీసీట్ల కోసం ఒకరినొకరు తోసుకోవడంతో గందరగోళం ఏర్పడింది. ఊహించిన దాని కంటే ఎక్కువ జనరల్ టిక్కెట్లు ఇవ్వడంతో ప్రయాణికులు ప్లాట్‌ఫామ్ వైపు దూసుకొచ్చారు. గంటకు 1500 జనరల్ టిక్కెట్లు జారీ చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాటపై కేంద్రాన్ని విపక్షాలు టార్గెట్ చేస్తున్నాయి. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల ఊచకోత జరిగిందని మండిపడింది. అయితే ఈ వ్యవహారంపై రాజకీయాలు చేయడం తగదని

మిగతా 2లో



# చికెన్ ధరలు ఢమాల్..

## - వెలవెల బోతున్న మాంసం షాప్‌లు

బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రాల్లో కోళ్లు రోజుకు వేలాదిగా మరణిస్తున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయాయి. ఇక తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందుతున్నాయి. కోళ్లకేకాకు ండా మనుషులకు కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో చికెన్ పేరెత్తితేనే జనాలు హడలెత్తిపోతున్నారు. దీంతో ఈ రోజు ఆదివారం కావడంతో కొనేవాళ్లులేక మాంసం దుఖాణాలు వెలవెలబోతున్నాయి.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. ఎక్కడికక్కడ కోళ్లు కుప్పలు తెప్పలుగా మృతి చెందుతున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ సోకి దాదాపు ఐదున్నర లక్షల కోళ్లు చనిపోయినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలోనూ వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. కోళ్లకేకాకుండా మనుషులకు కూడా



మిగతా 2లో



# మనం నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'భారత్ టెక్స్ 2025' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా మనం ఉన్నామని తెలిపారు. మన వస్త్ర ఎగుమతులు రూ.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇప్పుడు లక్ష్యం 2030 నాటికి దీనిని రూ. 9 లక్షల కోట్లకు తీసుకెళ్లడమేనని స్పష్టం చేశారు.భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం(ఫిబ్రవరి) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్ టెక్స్‌టైల్ రంగం ఒక ప్రధాన ప్రపంచ కార్యక్రమంగా మారిందని ప్రధాని

మిగతా 2లో



# నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

- ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్
- మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం

2లో

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఫిబ్రవరి 27న పోలింగ్...
- మార్చి 3న ఓట్ల లెక్కింపు
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి:** ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి

మిగతా 2లో

# కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు: ఈటల

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరన్న ఈటల
- కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని విమర్శలు
- కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ పనులు చేపట్టిందని స్పష్టీకరణ

2



# ఒకే పేరుతో రెండు రైళ్లు..

బీజేపీ కొంటరిచ్చింది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 25 అడుగుల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జిపైకి వెళ్లే 42 మెట్లు ఉన్న ఇరుకైన మెట్లమార్గం భీతావహ, సంక్షుభిత పరిస్థితికి దారి తీసింది. అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుని 18 మంది మరణించగా, డజను మందికి పైగా గాయపడ్డారు. మెట్ల మార్గం, బ్రిడ్జి, ప్లాట్‌ఫారాలు 14, 15లపై చెల్లాచెదురుగా పడి ఉన్న స్లిప్పర్లు, చినిగిన బ్యాగులు, ప్రయాణికులు వదిలివేసిన వస్తువులు శనివారం రాత్రి సంభవించిన ఆ దుర్ఘటనకు మౌన సాక్షులుగా కనిపించాయి.

శనివారం రాత్రి 9.55 గంటలకు తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఆ సమయంలో వేలాది మంది ప్రయాణికులతో స్టేషన్ కిక్కిరిసిపోయి ఉంది. వారిలో అధిక సంఖ్యాకులు మహా కుంభమేళా యాత్రికులు. రైళ్ల ప్రయాణం గురించి తారుమారైన ప్రకటనలు గందరగోళానికి, భీతావహ స్థితికి దారి తీసినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 'ప్రయాగ్‌రాజ్' పేరుతో మొదలయ్యే రెండు రైళ్ల గురించిన ప్రకటన వల్ల ఈ గందరగోళం ఏర్పడిందని ఢిల్లీ పోలీసులు తెలియజేశారు. 'ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అప్పటికే ప్లాట్‌ఫారమ్ 14పై ఉండగా, ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు ప్లాట్‌ఫారమ్ 16పైకి వస్తోందన్న ప్రకటన గందరగోళానికి దారి తీసింది.

ప్లాట్‌ఫారమ్ 14పై గల తమ రైలును చేరుకోలేకపోయినవారు తమ రైలు ప్లాట్‌ఫారమ్ 16 పైకి వస్తోందని భావించడం తొక్కిసలాటకు దారి తీసింది. అదనంగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రైళ్లు నాలుగు ఉన్నాయి. వాటిలో మూడు ఆలస్యమయ్యాయి. దానితో అనూహ్యంగా ప్రయాణికులు కిక్కిరిసిపోయారు' అని పోలీస్ అధికారి ఒకరు వివరించారు. మరి రెండు రైళ్లు స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ అప్పటికే ఆలస్యమయ్యాయి. దీనితో ప్లాట్‌ఫారాలు 13, 14, 15 దిక్కు తోచని ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉన్నాయి. అప్పుడే ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైలు ప్లాట్‌ఫారమ్ 16 నుంచి బయలుదేరుతుందనే ప్రకటన వచ్చింది. 'ప్రయాగ్‌రాజ్‌కు ఒక రైలు (ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్) అప్పటికే ప్లాట్‌ఫారమ్ 14పై ఉన్నది. ప్రత్యేక రైలు గురించిన ప్రకటన వచ్చినప్పుడు చాలా మంది ప్రయాణికులు అది తమ రైలు అని భావించి, ప్లాట్‌ఫారమ్ 16 వైపు హుటాహుటిని బయలుదేరి వెళ్లారు' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. ప్లాట్‌ఫారమ్ 16కు వెళ్లేందుకు ఏకైక మార్గం 25 అడుగుల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జికి దారి తీసే 42 మెట్ల మార్గం. వేలాది మంది ముందుకు చొచ్చుకుపోతుండడంతో మెట్లమార్గం ప్రమాదకరంగా జనంతో కిక్కిరిసిపోయింది. మెట్లు ఎక్కుతున్నవారికి దిగేయత్నం చేస్తున్నవారు అడ్డువచ్చారు. దీనితో అక్కడ ప్రధాన అవరోధం ఏర్పడింది. 'జన సమూహం బలం దుర్భరం. జనం చిక్కుకుపోయారు, కదలలేకపోయారు, కొందరు నిలదొక్కుకోలేక కింద పడ్డారు. వారు ఇతరులను తమతో లాక్కున్నారు' అని ప్రత్యక్ష సాక్షి జ్ఞానేందర్ సింగ్ చెప్పారు. భీతావహ స్థితి నెలకొంది. జనం కేకలు మిన్నంటాయి. 'అరే రుక్ జావ్, లోగ్ మర్ రహే హైఁ' అని ఒకరు అరిచారు. కాని అతని గొంతు తొక్కిసలాటలో ఇతరులకు వినిపించలేదు. వెనుక నుంచి తోపుడు ఎక్కువ అవుతుండడంతో అనేక మంది, ముఖ్యంగా మహిళలు, వృద్ధ ప్రయాణికులు కింద పడిపోయి, ఇతరుల కాళ్ల కింద నలిగిపోయారు.

'నేను కదలలేకపోయాను. జనం నాపై పడిపోతున్నారు' అని వణుకుతున్న స్వరంతో ఒకరు చెప్పారు. రక్షణ, సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఒక రైల్వే కార్మికుడు అక్కడి దృశ్యాన్ని తాను చూసిన అత్యంత దారుణ విపత్తుల్లో ఒకటిగా అభివర్ణించారు. 'జనానికి తమ వస్తువులు చేతికి తీసుకునే వ్యవధి లేకపోయింది. వారు తమ ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగు తీశారు. జత లేని పాదరక్షలు దొరికాయి. విరిగిన గాజులు నేలపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఒక పిల్లవాడి బ్యాగు దొరికింది' అని ఆ కార్మికుడు తెలిపారు. పరిమితికి మించిన ప్రయాణికులు ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అని రైల్వే అధికారులు ఒప్పుకున్నారు. గంటకు 1500 వంతున జనరల్ టిక్కెట్లు విక్రయిస్తుండడంతో ప్రయాణికుల రద్దీని నియంత్రించడం దాదాపు అసాధ్యంగా మారింది. అధికారులు ఆ తరువాత భద్రతను కట్టుదిట్టం చేసి, ఎక్కడ తప్పు జరిగిందో నిర్ధారించేందుకు, అటువంటి ఘటనలు నివారించేందుకు దర్యాప్తును ప్రారంభించారు. ఆదివారం ఉదయానికి స్టేషన్‌లో తిరిగి మామూలుగా కార్యకలాపాలు సాగాయి. కానీ శనివారం రాత్రి ఘటన మచ్చలు చెరిగిపోనివి.

తొక్కిసలాట జరిగిన మరుసటి రోజు కూడా ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ కొనసాగుతోంది. సీట్ల కోసం ప్రయాణికులు పోటీ పడడంతో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదం తరువాత మహాకుంభ్‌కు అదనంగా నాలుగు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. ఈ సంఘటనకు సంబంధించిన అనేక షాకింగ్ వీడియోలు బయటకు వస్తున్నాయి. మరోవైపు రైల్వే శాఖ నిర్వహణ తీరు, నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్‌లో రద్దీగా ఎక్కువగా ఉండటం వల్లే తొక్కిసలాట జరిగిందని చెప్పగా, ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే ఉన్న ఒక రైల్వే కూలీ ప్రమాదం వెనుక అసలు కారణాన్ని చెప్పారు.

రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక పోర్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరును వివరించాడు. తాను 1981 నుండి ఇక్కడే కూలీగా పనిచేస్తున్నాను.. కానీ, గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున జనసమూహాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ స్పెషల్ 12వ నంబర్ ప్లాట్‌ఫామ్ నుండి బయలుదేరాల్సి ఉంది. కానీ, సడెన్‌గా ఆ ట్రైన్ ఆ ప్లాట్‌ఫామ్ 16వ నంబర్‌కు మార్చబడింది. దాంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ప్లాట్‌ఫామ్ 16 వైపు పరిగెత్తడం ప్రారంభించారు. దీని కారణంగా రెండు వైపుల నుండి వచ్చిన జనాలు ఒకరినొకరు ఢీకొంటూ తొక్కుకుంటూ తోసుకున్నారని చెప్పాడు. ప్రయాణికులు ఎస్కలేటర్లు, మెట్లపై పడిపోయారని కూలీ వివరించారు.

ఈ ఘటనలోనే చాలా మంది చనిపోయారు. మేము చనిపోయిన వారిని అంబులెన్స్ వద్దకు తీసుకెళ్లాము. ప్లాట్‌ఫారమ్‌పై బూట్లు, బట్టలు చెల్లా చెదురుగా పడిపోవటం చూసి చలించిపోయామని చెప్పారు. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. 3-4 అంబులెన్స్‌లు అక్కడికి చేరుకున్నాయి. ఆ తర్వాత ప్రజలను ఆసుపత్రికి తరలించారు.

# కాలం చెల్లిన సోడా అమ్మిన వ్యాపారి.. అడిగినందుకు కస్టమర్‌పైనే దాడికి యత్నం!



**శంషాబాద్ రూరల్ :** సమ్మర్ వచ్చేసిందని ఎక్కడ పడితే అక్కడ సోడాలు తాగేందుకు వెళ్తున్నారా? అయితే ఒక్కసారి ఈ విషయం తెలుసుకోండి. ఇలాగే దాహార్తిని తీర్చుకునేందుకు వెళ్లిన వ్యక్తికి ఓ షాపు యజమాని కాలం చెల్లిన సోడాను అందజేశాడు. ఇదేంటని ప్రశ్నిస్తే.. రివర్స్‌లో కస్టమర్‌నే బెదిరించాడు. మేం ఇలాంటివే అమ్ముతాం.. తాగితే తాగు లేదంటే లేదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. పైగా డబ్బులు చెల్లించాలని దబాయించాడు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్ తండా గ్రామ పరిధిలో ఈ ఘటన జరిగింది.వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్‌తండా పరిధిలోని ఫి1 రోడ్డు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన యమ్మి సర్కిల్ పేరుతో (హోటల్) ఏర్పాటు చేశారు. ఆదివారం ఒక వ్యక్తి అక్కడికి వెళ్లి సోడా కావాలని కోరగా వెంటనే దుకాణ నిర్వహకుడు కాలం చెల్లిన సోడా అందించాడు. దీంతో సదరు వ్యక్తి మొదట చూడకుండా తాగేశాడు. ఆ తర్వాత సీసాపై ఉన్న తేదీని చూడగా ఈ నెల 4 తేది వరకు మాత్రమే ఉంది. దీంతో ఇదేమిటని సదరు నిర్వహకుడి ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఇక్కడ ఇలాగే ఉంటాయి. నువ్వు ముందు డబ్బులు చెల్లించు లేకపోతే ఇక్కడి నుంచి ఎలా వెళ్తావో చూస్తానని బెదిరించాడు. దీంతో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం నెలకొంది. ఈ విషయం తెలిసి మీడియా వాళ్లు అక్కడకు వెళ్లినప్పటికీ.. హోటల్ యజమాని మళ్లీ అంతే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. మా దగ్గర అన్నీ ఇలాగే ఉంటాయి.. మీ ఇష్టం ఉంటే తాగండి.. లేకపోతే లేదంటూ రుసరుసలాడటం గమనార్హం.

**నిర్వహకుడిపై చర్యలు తీసుకోవాలి**

కాలం చెల్లిన సోడాలు అమ్మడమే కాకుండా వినియోగదారులను బెదిరింపులకు పాల్పడుతున్న దుకాణ నిర్వాహకుడిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. వినియోగదారుల ఫోరం సభ్యులను కలిసి దుకాణ నిర్వహకుడిపై వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

# ఏఐతో జ్ఞాన హీనులవుతున్నామా?

**- దానిపై ఎక్కువ నమ్మకముంటే మెదడుకు తక్కువ పనే**

**- స్వీయ సామర్థ్యాన్ని నమ్మితే క్రిటికల్ థింకింగ్ చేస్తాం - కృత్రిమ మేధపై అధ్యయనంలో ఆసక్తికర అంశాలు**




**సిడ్నీ:** కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం మానవుడి ఆలోచనా శక్తిపై ఎలా పడుతున్నదనే అంశంపై తాజా అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వారానికి దాదాపు 30 కోట్ల మంది చాట్‌జీపీటీని వాడుతున్నట్లు అంచనా. చాలా వరకు మనం మెదడుతోనే ఆలోచించగలం. అయితే, చిన్న చిన్న లెక్కలు చేయడానికి, దుకాణాల్లో సరుకులు కొనడానికి పరికరాలపై ఆధారపడుతుండటం వల్ల మనం మన జీవితాలను సౌకర్యవంతంగా మార్చుకుంటున్నామా? లేక మనం వివేకహీనులుగా మారుతున్నామా? అనే ప్రశ్నకు అమెరికాలోని మైక్రోసాఫ్ట్, కార్నెగీ మెలన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు 'అవును' అనే సమాధానం ఇవ్వవచ్చు అంటున్నారు! ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీ వంటి జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన సమయంలో ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనదని పరిశోధకులు చెప్తున్నారు.

చదివిన, విన్న, చెప్పిన, రాసిన విషయాన్ని గురించి ప్రశ్నించుకుని, విశ్లేషించుకుని, అర్థం చేసుకుని, మదింపు చేసుకుని, సరైన నిర్ణయం తీసుకోవడాన్ని క్రిటికల్ థింకింగ్(విశ్లేషణాత్మక ఆలోచన) అంటారు. యూజర్లు తమ క్రిటికల్ థింకింగ్‌పై జనరేటివ్ ఏఐ ప్రభావం గురించి ఎలా భావిస్తున్నారనే అంశాన్ని పరిశోధకులు తమ అధ్యయనంలో మదింపు చేశారు. ప్రస్తుత పద్ధతులు, నియమాలను బట్టి మనం సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటాం. వాదనలలో పొంతన కుదరడం, కచ్చితత్వం, గట్టి సంబంధం కలిగి ఉండటం వంటి విలువలు ఈ నియమాల్లో కొన్ని. మనకు ప్రస్తుతమున్న ప్రాపంచిక దృక్పథాలు, పక్షపాతాలు, అసంపూర్ణ లేదా కచ్చితత్వం లేని మానసిక విధానాలపై ఆధారపడటం వంటివి మన ఆలోచనల నాణ్యతపై ప్రభావం చూపే మరికొన్ని అంశాలని అధ్యయనంలో తేలింది. తాజా అధ్యయనంలో 319 మంది నాలెడ్జ్ వర్కర్స్ పాల్గొన్నారు. వీరు తాము జనరేటివ్ ఏఐ సహాయంతో నిర్వహించిన 936 టాస్క్‌ల గురించి చర్చించారు. వెరిఫికేషన్, ఎడిటింగ్ దశల్లో శ్రద్ధ పెట్టడంలో కన్నా, టాస్క్ నిర్వహణలో క్రిటికల్ థింకింగ్‌ను తక్కువగా ఉపయోగిస్తున్నట్లు యూజర్లు భావించారని తేలింది. ఏఐపై ఎక్కువ నమ్మకం గలవారు క్రిటికల్ థింకింగ్‌ను తక్కువగా ప్రదర్శించారని, తమపై తమకు ఎక్కువ నమ్మకం గలవారు క్రిటికల్ థింకింగ్‌ను ఎక్కువగా ప్రదర్శించారని వెల్లడైంది. అందువల్ల జనరేటివ్ ఏఐ వ్యక్తి యొక్క క్రిటికల్ థింకింగ్‌కు చేటు చేయదని తెలుస్తున్నది. యూజర్ల క్రిటికల్ థింకింగ్‌ను ప్రోత్సహించేందుకు ఫీచర్లను పెట్టాలని జనరేటివ్ ఏఐ డెవలపర్లకు ఈ అధ్యయనకర్తలు సలహా ఇస్తున్నారు. అయితే, ఏఐని ఉపయోగించడానికి ముందు, ఉపయోగించేటపుడు ప్రతి దశలోనూ విశ్లేషణాత్మక ఆలోచన అవసరమేనని పరిశోధకులు సూచిస్తున్నారు.

# రోజూ టీ, కాఫీ అధికంగా తాగుతున్నారా..? వాటికి బదులుగా దీన్ని తాగండి, ఎంతో మేలు జరుగుతుంది..!



చాలా మంది రోజూ కప్పుల కొద్దీ టీ లేదా కాఫీ సేవిస్తుంటారు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు టీ, కాఫీలను ఎక్కువగా తాగుతుంటారు. టీ, కాఫీలలో కెఫీన్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని సేవిస్తే మైండ్ రిలాక్స్ అవుతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది. కనుకనే చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. అయితే టీ, కాఫీలను అధికంగా తాగడం అంత మంచిది కాదు. మన శరీరంలోకి కెఫీన్ ఎక్కువగా చేరితే నష్టాన్ని కలగజేస్తుంది. ఇది గ్యాస్ ట్రబుల్‌తోపాటు నిద్రలేమి సమస్యను కలిగిస్తుంది. కెఫీన్ మన శరీరంపై దుష్ప్రభావాలను చూపిస్తుంది. మోతాదుకు మించి శరీరంలో కెఫీన్ ఉండడం మంచిది కాదు. అయితే టీ, కాఫీలను కచ్చితంగా తాగాలి అనుకునేవారు.. వాటికి బదులుగా హెర్బల్ టీలను సేవించవచ్చు. వీటిల్లో కెఫీన్ ఉండదు. పైగా వీటిని తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.

**క్యాన్సర్, గుండె జబ్బులు రావు..** హెర్బల్ టీల విషయానికి వస్తే మందార పువ్వుల టీ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు. ఒంటి రెక్క మందార పువ్వులతో తయారు చేసే ఈ టీని సేవిస్తే అనేక లాభాలు కలుగుతాయి. మందార పువ్వులను ఎండబెట్టి తయారు చేసిన టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని ఉపయోగించి మందార పువ్వుల టీ తయారు చేసి తాగవచ్చు. అందులో రుచి కోసం నిమ్మరసం, తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ క్రమంలోనే మందార పువ్వుల టీని సేవిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. శరీరంలోని వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు.

**హైబీపీ తగ్గుతుంది..**

మందార పువ్వుల టీ హైబీపీ ఉన్నవారికి ఒక వరమనే చెప్పవచ్చు. దీన్ని సేవిస్తుంటే బీపీ తగ్గుతుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. హైబీపీ ఉన్నవారు తరచూ మందార పువ్వుల టీని సేవిస్తుంటే బీపీని తగ్గించుకుని కంట్రోల్‌లో పెట్టుకోవచ్చు. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మందార పువ్వుల టీని సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో ఎల్‌డీఎల్ తగ్గి హెచ్‌డీఎల్ పెరుగుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. మందార పువ్వుల టీని సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ ఈ టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంది.

**లివర్ ఆరోగ్యానికి..**

మందార పువ్వుల టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌ను డిటాక్సిఫై చేస్తాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో లివర్ పనితీరు మెరుగుపడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి. ఈ టీలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి పేగుల్లో మలం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మందార పువ్వుల టీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఈ టీలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ఇలా మందార పువ్వుల టీని సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చికెన్ ధరలు ఢమాల్..

బర్డ్ ఫ్లూ సోకడంతో జనాల్లో ఆందోళన నెలకొంది. దీంతో అటు ఏపీతోపాటు ఇటు తెలంగాణలోనూ పలు జిల్లాల్లో చికెన్ తినటంపై నిషేదం విధించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమై పౌల్ట్రీ వాహనాలను సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిలిపివేస్తోంది. అంతేకాకుండా పొరుగురాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వస్తున్న కోళ్లు, బాతుల వాహనాలను అడ్డుకొని తిరిగి వెనక్కి పంపుతున్నారు. ఎక్కడైనా కోళ్లు అనారోగ్యంతో మరణిస్తే వెంటనే సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9100797300 విడుదల చేశారు. చనిపోయిన కోళ్లను అడ్డగోలుగా పడేయకుండా సురక్షితంగా పూడ్చిపెట్టాలని అధికారులు సూచించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్ల ఫారంలో శనివారం తెల్లవారుజామున ఒకేసారి 800 కోళ్లు మృతి చెందాయి. ఈ కోళ్లఫారంను నేలపట్లకు చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా లీజుకు తీసుకుని నడుపుతున్నాడు. ఉన్నట్టుండి ఒక్కసారిగా పెద్ద మొత్తంలో కోళ్లు చనిపోవడంతో పౌల్ట్రీ నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది.

సమాచారం అందుకున్న మండల పశువైద్యాధికారి పృథ్వీరాజ్ ఫారం వద్దకు చేరుకుని మరణించిన కోళ్లకు పరీక్షలు నిర్వహించారు. చనిపోయిన కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని, మరేదైనా వైరస్ వల్ల చనిపోయి ఉంటాయని తెలిపారు. పౌల్ట్రీ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో కోళ్ల ఫాం నిర్వాహకులు మృతి చెందిన కోళ్లను భూమిలో పాతిపెట్టారు. కోళ్లు మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోయానని నిర్వాహకుడు శివ కన్నీరు పెట్టుకున్నాడు. వీటన్నింటి దృష్ట్యా తెలుగు రాష్ట్రాల్లో భారీగా చికెన్ విక్రయాలు తగ్గాయి. ధరలు కూడా పాతాలానికి పడిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో అసలు చికెన్ కొనేవారే కరువయ్యారు. దీంతో ఈ రోజు ఆదివారం అయినప్పటికీ చికెన్ మార్కెట్లన్నీ ఖాళీగా వెలవెలబోతుంది. గతంలో కిలో రూ.300 పలికిన చికెన్ ప్రస్తుతం రూ.150కి చేరింది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మార్కెట్ కు వచ్చే కోళ్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దీంతో మాంసం ప్రియులు కాస్త ధర ఎక్కువైనా మటన్ వైపు పరుగులు తీస్తున్నారు. మరికొందరు చేపలు, రొయ్యల కోసం పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రోజు ఎక్కడ చూసినా చేపల మార్కెట్లు జనాలతో కిటకిటలలాడుతున్నాయి.

# మనం నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ

మోదీ అన్నారు. 120 కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కేవలం రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ రంగం వస్త్ర పరిశ్రమకు మద్దతు అందించాలని ఆయన కోరారు.గత సంవత్సరం భారతదేశ వస్త్ర, దుస్తుల ఎగుమతులు ఏడు శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం, భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుండి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని ఆయన అన్నారు. భారతదేశం అధిక-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోందని, వస్త్ర రంగానికి నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహాన్ని సృష్టించడానికి కృషి చేస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. గత సంవత్సరం భారత్ టాక్స్‌లో చేరిన తర్వాత, కొత్త కొనుగోలుదారులు పెద్ద ఎత్తున దొరికారని, వ్యాపారం విస్తరించిందని కొంతమంది చెప్పారని ఆయన అన్నారు. డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. మేము దానిని తీర్చలేకపోతున్నామన్న ప్రధాని, బ్యాంకింగ్ రంగ సంస్థలు వస్త్ర రంగంలో పెట్టుబడి, ఇతర అంశాలను ప్రోత్సహించాలని సూచించారు. భారత్ టెక్స్ కార్యక్రమంలోని దుస్తుల ద్వారా కూడా సాంస్కృతిక వైవిధ్యం కనిపిస్తుందని ఆయన అన్నారు. ఇదే సరైన సమయంబీ మన వైవిధ్యం, ప్రత్యేకత ఇటువంటి కార్యక్రమాల ద్వారా వస్త్ర పరిశ్రమను విస్తరించడానికి ఒక మాధ్యమంగా మారాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

**హైదరాబాద్:** తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ రెడ్డి సర్కారులో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కాపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు.

గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

# కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు: ఈటల

**హైదరాబాద్:** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ రెడ్డి పాలనను 9 నెలలకే అసహ్యించుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజల నమ్మరని అన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టిందని ఈటల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 70కి పైగా మంత్రులు ఉంటే, అందులో 30కి పైగా బీసీ మంత్రులు ఉన్నారని వివరించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారు: లక్ష్మణ్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపిస్తే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అవుతారని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని... గత ప్రభుత్వంలో 3-4 శాతం కమీషన్ తీసుకుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారనివిమర్శించారు.

సత్యమేవ జయతే

సోమవారం 17 ఫిబ్రవరి 2025

## హృదయాన్ని కలచివేసే సంఘటన ఆధార్ కార్డు లేదని ఆసుపత్రి నుండి మహిళకు వైద్యం చేయకుండా గెంటేసిన ఉస్మానియా ఆసుపత్రి సిబ్బంది



**సత్యమేవజయతే** మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లికి చెందిన ప్రమీల భర్త సురేష్ ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడుభర్త మృతి చెందిన నెల రోజులకే కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించాడు అయితే తన ఆరేళ్ల కూతురితో హైదరాబాద్ వచ్చిన ప్రమీలకు అనారోగ్యంతో కదలలేని స్థితికి రావడంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన సిబ్బంది ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఆసుపత్రి బయట దయనీయ స్థితిలో పడుకొని ఉన్న మహిళ.. ఏం చేయాలో తెలియని చిన్నారి అనూష తల్లిని వడిలో పడుకోపెట్టుకుని సహాయం చేసే వారికోసం ఎదురు చూస్తున్న అభాగ్యురాలు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన శేరి లింగపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుమారుడు మరియు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కూతురి వివాహం హైదరాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సింధు ఆదర్శ రెడ్డి, నాయకులు వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పెళ్లిలోనే వరుడు మృతి



సత్యమేవజయతే మధ్యప్రదేశ్ – శ్యోపూర్ జిల్లాలో పెళ్లి ఊరేగింపులో డీజే పాటలకు డాన్స్ చేసిన పెళ్లి కొడుకు ప్రదీప్ (26) మండపానికి వెళ్లేందుకు గుర్రం ఎక్కాడు కాసేపటికే ప్రదీప్ గుండెపోటుకు గురికావడంతో సీపీఆర్ చేసి, ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు హాజరైన హర్యాన గవర్నర్ మరియు ఏపి విద్య, ఐటీ శాఖల మంత్రి



సత్యమేవజయతేనెల్లూరు జిల్లాలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్ కు హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు ఏపి విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రజామందిరంలో ఏర్పాటుచేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై వధూవరులు ఇమ్మణ్ణి విష్ణు, సాత్వికలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా గవర్నర్, మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం కోసమే కృషి చేయాలి

**- బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..**



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వార్డు నెం.132, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరామ్ నగర్ లో రూ. 90 లక్షల వ్యయంతో పూర్తిచేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, ఏ ప్రభుత్వంమైనా ప్రజల అవసరాలను గుర్తించి బలమైన రహదారులను నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు..అనంతరం స్థానికులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కాలనీలో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే కు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్నే హరినాథ్, ఉపాధ్యక్షులు లింగ బిక్షపతి, చైర్మన్ ఆర్ నరసింహ, కోశాధికారి ఎన్ చంద్రయ్య, సభ్యులు రాములు ఉపేందర్, నరేష్, అజయ్, కుమార్, యాది, రమేష్, ఈశ్వర్, సత్యనారాయణ, మల్లేష్, సత్తిబాబు, మహేష్, క్రాంతి,స్థానిక నాయకులు కుంట సిద్దిరాములు, సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, పోలే శ్రీకాంత్, విజయ హరీష్, రాములు యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాజ్యంగ పరిరక్షణ సదస్సుకు రావాలని చింతల నాగరాజు కు ఆహ్వానం



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆదివారం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, దళిత సంక్షేమ సంఘ జాతీయఅధ్యక్షుడు బూదాల అమర్ బాబు, దళిత సేన జాతీయ అధ్యక్షులు అవిజే జేమ్స్, బహుజన సేన అధ్యక్షులు ఆంజనేయులు, కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో కలిశారు.వచ్చేనెల మార్చి ఒకటిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు సదస్సు నిర్వహిస్తున్నామని ఆ సదస్సుకు ముఖ్య అతిథులుగా రావాలని చింతల నాగరాజు కు ఆహ్వాన పత్రిక అందించారు.
నాగరాజు సానుకూలంగా స్పందించి సదస్సుకు తప్పకుండ హాజరైతానని తెలియజేసారు. సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు మాట్లాడుతూ.... మన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము బడుగు బలహీన వర్గాల, దళితులు,మైనార్టీల కోసము పనిచేసే ప్రభుత్వమని తెలియజేశారు. మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి మొట్టమొదటిగా మన పాఠ్య పుస్తకాలలో రాజ్యాంగం గురించి తెలియజెప్పింది మన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సు అందరూ హాజరై విజయవంతం చేద్దామని హామీ ఇచ్చారు.

## గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం ఆడుకొంటుంది: మెతుకు ఆనంద్

**సత్యమేవ జయతే వికారాబాద్** జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం లో పదో తరగతి చదువుతున్న వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి గ్రామం టేకుల బీడు తాండ కి చెందిన చందు నాయక్ కుమారుడు నేనవత్ దేవేందర్ నిన్న వసతి గృహంలో అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వికారాబాద్ జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ...

◈ విద్యార్థి అనుమాస్పద మృతి కలిచివేసింది, ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం.

◈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఒక పేదా విద్యార్థి ప్రాణం బలి.

◈ ప్రస్తుతం విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లోపించింది. చదువుకునే పిల్లలకు కూడా రక్షణ కల్పించకపోతే ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా??
ఇలాంటి ప్రభుత్వం ఎవరికీ ఉపయోగం? కాంగ్రెస్ నాయకులకు తప్ప.

◈ అన్ని రకాలుగా దోచుకుంటున్న ఈ ప్రభుత్వానికి కనీసం చిన్న పిల్లలని కూడా సరిగ్గా చూసుకోవడం చేతకావట్లేదా?

◈ రాష్ట్రంలో రోజు కల్తీ ఆహారం తింటూ చస్తున్నామని, మంచి ఆహారం పెట్టండి అని విద్యార్థులు రోడ్డు మీదకి వచ్చి ఎన్ని ధర్నాలు చేసినా.. ఎంత మొత్తుకున్నా... చలనం లేని ఈ కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులని బలితీసుకుంది.

◈ కొన్ని వసతి గృహాల్లో విద్యార్థులు పాముకాట్లకి, తేలు కాట్లకి మరియు ఎలుక కాట్లకి గురవుతున్నారు. ఇంకొన్ని ప్రదేశాల్లో కనీసం



ఎందుకు చనిపోతున్నారో కూడా తెలియలేని దారుణ పరిస్థితి.

◈ ఒకప్పుడు గురుకులాలలో తమ పిల్లలకి సీటు కోసం తల్లిదండ్రులు ఎంతో తాపత్రయపడేవారు దాంతో సీట్లు దొరికే పరిస్థితి ఉండేది కాదు కానీ ఇప్పుడు గురుకులాలలో దారుణాలు చూసి తల్లిదండ్రులు తమ పిల్లలని ఇళ్ళకి తీసుకెళ్తుండడంతో చాలాచోట్ల విద్యార్థులు తగ్గి వెలవెలబోతున్నాయి.

◈ ఒక వసతి గృహంలో విద్యార్థి చనిపోతే మిగతా విద్యార్థుల మీద ఎంత ప్రభావం ఉంటుందో మనకి తెలుసు. వారి మానసిక పరిస్థితి మీద, వారి విద్య మీద ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

◈ విద్యశాఖ మంత్రి లేని ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు %డ% ప్రజాప్రతినిధుల దోపిడి పర్వంలో మునిగి, ప్రజా సంక్షేమాన్ని గురించి ఆలోచించే స్పృహలో లేరు.

◈ తాండూరు గిరిజన బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆసుపత్రి పాలైన ఘటన లాంటి ఎన్నో సంఘటనలు ఈ



ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరుసగా జరుగుతూనే ఉన్నాయి.

◈ రాష్ట్రంలో వరుసగా ఇలాంటి ఎన్ని ఘటనలు జరిగిన, ఎంత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోదు ఎందుకు??

◈ ఇంకెంత మంది విద్యార్థులను బలి తీసుకుంటే స్పృహలోకి వస్తారు సీఎం. ?
ఇప్పటికైనా స్పందిస్తారా?? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ %దీ=ూ% పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాల్, నాయకులు నర్సింలు, గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు మల్లయ్య, మానేయ్య, రఫీ, కిష్టయ్య, రాములు, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళలో పుణ్యస్నానం చేసిన దామర్ గిద్ద భక్తులు ప్రయాగ రాజ్ నుండి కాశీ క్షేత్రనికి వెళ్లిన మహ్మద్ రఫీ బృందం



**సత్యమేవ జయతే -మహా కుంభమేళ**నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామం నుండి మహ్మద్ రఫీ మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ,అంజిరెడ్డి గారి బృందం ప్రయాగ రాజ్ మహా కుంభమేళాలో పుణ్యస్నానం చేసిన చింకోడ్ హన్మంతు,చింకోడ్ మరుద్రప్పమనుర్ అంజిరెడ్డి,చాకలి రాములు,చాకలి సంగన్న,మంగలి రఘు,కత్తే శివరాజ్,తులేర్ శీను,చింకోడ్ కుషాల్,నందేవ్ తదితరులు ప్రయాగ రాజ్ లో పుణ్యస్నానం చేసినారు.పుణ్యస్నానం చేసిన అనంతరం చింకోడ్ హన్మంతు మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్ లో 144 సంవత్సరాల ఒక్క సారి వచ్చే మహా కుంభమేళలో పుణ్యస్నానం చేయటం జన్మదన్యమైంది,చాలా ఆనందంగా వుంది అన్నారు.మహ్మద్ రఫీ మాట్లాడుతూ దామర్ గిద్ద గ్రామ ప్రజలందరు క్షేమంగా ఉండాలని సర్వ దేవతలకు మొక్కులు అర్పించిదము జరిగినది అన్నారు. కాశీ క్షేత్రం,వివిధ ప్రదేశాలను చూడటానికి విహారయాత్రకు వెళ్ళినారు..

## శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి





**సత్యమేవ జయతె/కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సూరారం పరధిలోని వైష్ణవి నగర్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారులి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను పూర్తిస్థాయిలో రైతులందరికీ అందించాలి

## మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి



సత్యమేవజయతేనాగల్ గిద్ద నారాయణఖేడ్ నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు 3 ఎకరాల లోపు వారికి అందించామని చెప్పిన డబ్బులను 60% మంది రైతులకు కూడా అందించలేదు అని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండలంలో సుమారు 13,000 ఎకరాలకు గాను 8,000 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా డబ్బులు వచ్చాయని. మిగిలిన భూమికి రైతు భరోసా డబ్బులు ఎప్పుడు వేస్తారని ప్రశ్నించారు.అదే మండలానికి చెందిన శేరి దామరగిద్ద గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్ 31లో 525 ఎకరాలకు గాను ఒక ఎకరానికి కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోవడంపై మాజీ ఎమ్మెల్యే గారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సర్వే నంబర్లు అందరూ గిరిజనులు ఉన్నారు. బీద రైతులు ఉన్నారని వారికి తక్షణమే రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సమస్యలు వస్తే నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే వాటిని పరిశీలించి వారికి రైతుబంధు డబ్బులు వచ్చే విధంగా చేశాను అని తెలిపారు. కానీ ఇప్పుడు ఈ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఒక ఎంపీ మరియు ఒక ఎమ్మెల్యే గెలిపించిన ఈ నియోజకవర్గానికి దేనికి పనికి రాకుండా పోయారు అని అన్నారు.

నియోజకవర్గంలోని అందరు రైతులకు తక్షణమే రైతు భరోసా కింద వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ గారికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల కోసం ఎలాంటి నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి అయినా రైతుల కోసం అన్ని విధాల కొట్లాడడానికి మేము బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుంది అని తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి





సత్యమేవ జయతే- ఉమ్మడి వరంగల్ జిల్లా జఫర్ గడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అని, ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికి అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండటం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని వెల్లడించారు. ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. త్వరలోనే ముదిరాజ్ కమ్యూనిటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన సందర్బంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్









సత్యమేవ జయతే- సంగారెడ్డి ఈనెల 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినం రోజున వృక్షార్చన పేరుతో మూడు మొక్కలు నాటలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పిలుపునిచ్చారు.....హరితహారం పేరుతో తెలంగాణను ఆకుపచ్చగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది...మొదటగా సిద్దిపేట ఎమ్మెల్యేగా కేసీఆర్ గారు మొక్కలు నాటి తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టి రాష్ట్రం అంతటా పచ్చదనం. ...వృక్షాలతో మానవ మనుగడ ఉందని, వాటిని పెంచుకుంటూ పరిరక్షించాలి...చెట్ల ప్రాముఖ్యతను పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నామని గుర్తు చేశారు... ఇప్పుడున్న పరిస్థితిలో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది... మొక్కలను పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుంది... బుచ్చిరెడ్డి గారు మాట్లాడుతూ. ... పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో స్థిరమైన పాలనను అందించడంలో సఫలం అయ్యారు. ...ఒక శాతం ఓట్లతో బీఆర్ఎస్ అధికారం పోయిన ఒక సంవత్సరా కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది...మళ్ళీ కెసిఆర్ పాలన కావాలని ప్రజలు కోరుతున్నారు... స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చిన మేము సిద్ధంగా ఉన్నం. .. భయపడే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదు ఎప్పుడు వచ్చిన మేము సిద్ధం. ..కార్యక్రమంలో నక్క నాగరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, కార్యదర్శి నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విష్ణు, నాయకులు విఠల్, జలందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలి- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



సత్యమేవ జయతే -హైదరాబాద్రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. విద్యా శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ స్కూళ్లకు అవసరమైన స్థలాల సేకరణ, ఇతర పనుల పురోగతిని ముఖ్యమంత్రి గారు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల్లో ఎక్కడైతే స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి త్వరగా స్థలాలను గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని, దీనిపై వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలి. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో వంద శాతం పనులు పూర్తికావాలి. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయంలో భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా పూర్తి స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### అపస్మారక స్థితిలో చికిత్స పొందుతూ ఉన్నాయి వ్యక్తి ఫోటోని గుర్తించి సమాచారం అందించగలరు



సత్యమేవ జయతే పటాన్చెరువు ఈ ఫోటోలోని వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రి, పటాన్ చెరువు లో చికిత్స పొందుతూ ఉన్నాడు, ఇతని పేరు ఆంజనేయులు తండ్రి పోచయ్య, నివాసం కొత్త కాలనీ, పటాన్చెరువు, భార్య పేరు అంజమ్మ అని చెప్తున్నాడు. ఐతే అక్కడ ఎలాంటి ఆచూకీ లభ్యం అవడం లేదు... ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. ఎవరైనా పై వ్యక్తిని గుర్తిస్తే 8712581514 నెంబర్ ను సంప్రదించగలరు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ధరూర్ ఎస్ఐ

సత్యమేవ జయతే-హైదరాబాద్ వికారాబాద్ జిల్లా ధరూర్ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ధరూర్ ఎస్ఐవేణుగోపాల్ గౌడ్‌ను సస్పెండ్ చేసిన ఐజీ సత్యనారాయణ...

## పదములో శరీర అవయవాలు ప్రతిబింబిచే కేంద్రాలు




:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి కాళ్లకు బూట్లు వేసుకొని ఎన్నికిలోమీటర్లు నడిచినా మీ శరీరానికి ఏవిధమైన ప్రయోజనము ఉండదు,,అలసట తప్ప,,మేము వాకింగ్ కి వెళ్ళాము,,మా ఆరోగ్యానికి ఏమి పర్వాలేదు అని భ్రమ లో ఉండడం తప్ప ఏమి ప్రయోజనం లేదు.. మీ అవయవాలకి ఎటువంటి ప్రయోజనం లేదు,,ఇది అక్షర సత్యం.. ప్రతి మనిషి రోజుకీ ఒక కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల చెప్పులు లేకుండా పచ్చ గడ్డి లేదా గులకరాళ్లు లేదా ఇసుక మీద నడిస్తే ఆ పాదాలకు తగిలిన స్పర్శ వల్ల ఏ ఏ బాగాలకు ప్రయోజనం చేకూరుతుందో పై ఫొటోలో వివరంగా తెలియజేయడం జరిగింది.

## పేద వధువుకు అండగా నిలిచిన ఏ.వి.ఆర్ పౌండేషన్




సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామానికి చెందిన ఎరుకలి స్వరూప, కుమార్, దంపతుల కూతురు వివాహానికి ఏవిఆర్ ఫౌండేషన్ తరపున వ్యవస్థాపకులు అందోలు యాదయ్య పుస్తె మెట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక ఆర్థిక కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. నూతన వధువుకు మా ఫౌండేషన్ తరపున సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అందోలు రాములు, చాకలి భాగయ్య, బక్క భూమయ్య, అందోల్ ఆశయ్య, అనంతరం నూతన వధూవరుల కుటుంబ సభ్యులు ఏవిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు యాదయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మరోసారి చెయ్యాలనే ఆలోచనలను బీసీ సంఘాలు స్వాగత్తున్నాయి



సత్యమేవ జయతే/హత్నూర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణనను మరోసారి చేయాలనే ఆలోచన బీసీ సంఘాలు స్వాగతిస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం, హత్నూర మండల అధ్యక్షులు శ్రీశైలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుండి 28 వరకు జరిపే సర్వేలో పార్టీలకు అతీతంగా పాల్గొని సర్వే అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీ కుల గణన సర్వే పూర్తయిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టి బీసీ బిల్లు ఆమోదం పొందే విధంగా చూడాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉండడం వారికి సరిపోయిన రిజర్వేషన్లు కేటాయించకపోవడం శోచనీయమని ఈ సర్వే ద్వారానైనా పూర్తిస్థాయిలో బిసి కులగనన పూర్తి చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

### వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతే నారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజికవర్గం కంగ్టి మండల్ ఎన్కెమురి గ్రామానికి చెందిన పీర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వారితో వెంకట్ రెడ్డి, రాజు పటేల్,నారాయణరెడ్డి, కొండల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు కలరు

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా నారాయణఖేడ్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 17/02/2025 రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుచున్నది. కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరడము అయ్యింది

## ఘనంగా 1984 కానిస్టేబుల్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



**సత్యమేవ జయతే- ఖమ్మం** ఖమ్మం జిల్లాలో 1984 కానిస్టేబుల్ బ్యాచ్ చెందిన కానిస్టేబుల్ శిక్షణ పొంది వివిధ హోదాలో ప్రమోషన్లు అయ్యి రిటైర్మెంట్ అయినా వారు ఈరోజు ఖమ్మంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది . దాదాపు 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ఇలా ఫ్రెండ్స్ ని కలిసి అందరితో సంతోషంగా గడపటం చాలా ఆనందంగా అనిపించిందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో అజ్మతుల్లా శ్రీనివాసరావు లక్ష్మయ్య హైమతుల్లా శ్రీ ఆంజనేయులు రామారావు ముజహిల్ హుస్సేన్ అజీజ్ శ్రీహరి రావు షరీఫ్ శ్రీహరి దయాకర్ తదితర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## 5 రూపాయల కోసం కక్కుర్తిపడితే రూ.5లక్షల 20వేలు కట్టాల్సి వచ్చిందిగా...వినియోగదారుల ఫోరం తో పెట్టుకుంటే దూల తీరిపోయిద్ది.....ఇంట్రెస్టింగ్ స్టోరీ

### కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పు

### రూ.5 కేసులో రూ.5లక్షల 20వేలు ఫైన్ వేసిన వైనం



**సత్యమేవ జయతే కాకినాడ జిల్లా** కాకినాడ జిల్లా, అన్నవరం దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుము వసూలు చేస్తున్న మొబైల్ డిపాజిట్ కౌంటర్ కాంట్రాక్టర్‌కు రూ.5లక్షల భారీ జరిమానా విధించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరం తీర్పు వెల్లడించింది. గతేడాది నవంబర్ 3న కాకినాడకు చెందిన న్యాయవాది జల్లిగంపల లక్ష్మీనారాయణ అన్నవరం వెళ్లారు. ఆలయంలోని ఓ డిపాజిట్ కేంద్రంలో మొబైల్ ఉంచారు. స్వామిని దర్శనం చేసుకున్న తర్వాత మొబైల్ తీసుకునేందుకు డిపాజిట్ కేంద్రం దగ్గరకు వెళ్లారు.అక్కడి డిపాజిట్ కేంద్రంలో రూ.10 చెల్లించాలని సిబ్బంది చెప్పారు. అయితే అక్కడ రూ.10 అని బోర్డుపై ఎందుకు రాయలేదని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. వెంటనే ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు.. వారి నుంచి స్పందన లేకపోవడంతో డిసెంబర్ 4న కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేశారు. అయితే రూ.5 వసూలు చేసేందుకే అనుమతి ఉన్నట్లు గుర్తించారు. విచారణ జరిపిన వినియోగదారుల ఫోరమ్.. లక్ష్మీనారాయణ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసిన రూ.5తో పాటు మానసిక క్షోభకు రూ.15 వేలు, కోర్టు ఖర్చులకు రూ.5 వేలు చెల్లించాలని ఆదేశించారు. సదరు గుత్తేదారు.. అన్నవరం దేవస్థానానికి రూ.5 లక్షలు జరిమానా చెల్లించాలని ఫోరం అధ్యక్షుడు సీహెచ్.రఘుపతి వసంతకుమార్, సభ్యులు చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావు తీర్పు ఇచ్చారు.

## పోలీసును ఢీకొట్టి బైక్‌పై గంజాయితో పరారైన నిందితులు



**సత్యమేవ జయతే- భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బైక్‌పై అక్రమంగా గంజాయి తరలిస్తున్న వాహనాన్ని ఆపేందుకు యత్నించిన పోలీసును ఢీకొట్టి పరారైన నిందితులు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.. బ్రిడ్జి సెంటర్ చెక్ పోస్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా చోటుచేసుకున్న ఘటనఈ ఘటనలో పోలీసుకు స్వల్ప గాయాలయ్యాయి

# రాహుల్ గాంధీ కుటుంబం మీద ఎవరికి అవగాహన లేకపోవచ్చు..




## గాంధీ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.

**సత్యమేవ జయతే- హైదరాబాద్** బ్రిటిష్ వాళ్లను వెళ్లగొట్టి దేశ ప్రజలను ప్రశాంతంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం.రాహుల్ గాంధీ కుటుంబం మతం,కులం గురించి బండి సంజయ్ మాట్లాడారు.బండి సంజయ్ తెలిసి మాట్లాడాడా తెలియక మాట్లాడాడో తెలియదు..ఆయనకు అవగాహన కల్పించడానికి నేను మాట్లాడుతున్నాను.బండి సంజయ్ ఆలోచన చేయండి..రాహుల్ గాంధీ కుటుంబం బ్రాహ్మణ కుటుంబం హిందూ..బ్రాహ్మణులు హిందువులు కాదా బండి సంజయ్ చెప్పు.దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత కులం మతం ను వదిలి వేసింది..రాహుల్ గాంధీ కుటుంబంరాజకీయంగా కులం మతం ఎప్పుడు వాడుకోలేదు..నేను రెడ్డి నా భార్య గౌడ్..నన్ను పెళ్ళి చేసుకున్న తరువాత నా భార్య నిర్మల జగ్గారెడ్డి అయ్యింది..హిందూ ధర్మం ప్రకారం భార్య కులం భర్త కు వస్తుందని మీకు తెలియదా బండి సంజయ్..రాజీవ్ గాంధీ బ్రాహ్మణ కులం..కాబట్టి సోనియా గా ది బ్రాహ్మణ కులం అవుతుంది.మోతిలాల్ నెహ్రూ,మహాత్మ గాంధీ, జంజం వేసుకున్నారు.ఇందిరా గాంధీ భర్త ఫిరోజ్ ఖాన్ గాండి..ఫిరోజ్ గాండి నీ జనాలు ఫిరోజ్ గాంధీ చేశారు.ఇందిరా గాంధీ భర్త జర్నలిస్ట్ స్వతంత్ర ఉద్యమం లో పలు మార్లు అరెస్ట్ అయ్యారు.రాజకీయ విమర్శలలో కొంత అయిన నిజం ఉండాలి.

మోతిలాల్ నెహ్రూ,జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారు.గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది.

అటల్ బిహారీ వాజపేయి అయిన తరువాత %శ్రీ\% అద్వానీ ప్రధాని కావాలి కానీ మోడీ నీ ప్రధాని చేశారు.

మోడీ ఎప్పుడైనా అద్వానీ నీ ప్రధాని కావాలని మీరు అడిగారా..

అటల్ బిహారీ వాజ్ పాయి, అద్వానీ లేకపోతే బీజేపీ లేదు.

అద్వానీ పాదయాత్ర చేయకపోతే బీజేపీ లేదు.రథయాత్ర లో వెనుక నువ్వు కూడా ఉన్నావు కదా మోడీ.నిన్ను గుజరాత్ ముఖ్యమంత్రి చేసింది అద్వానీ కాదా..

అద్వానీ పుణ్యమా అని మేము నాయకులం అయ్యామని బండి సంజయ్ ఎప్పుడైనా చెప్పావా.

అద్వానీ నీ ప్రధాని చేయండని బండి సంజయ్ కిషన్ రెడ్డి ఎందుకు అడగడం లేదు.

పుట్టిన రోజు నాడు పోయి కాళ్ళు మొక్కి వస్తారు.తప్పు చేసింది ఏమి లేదు..మీ పోస్టుల గురించి రాహుల్ గాంధీ సోనియా గాంధీ మీద మాట్లాడతారా.ఎంపీ లు అందరూ సోనియా గాంధీనీ ప్రధాని కావాలని అడిగిన లేదని మన్మోహన్ సింగ్ ను ప్రధాని చేశారు.

పదవుల చుట్టూ గాంధీ కుటుంబం తిరగలేదు. పేద ప్రజల కోసం నిత్యం పాటు పడ్డారు..వరంగల్ లో పుట్టిన పీవీ నరసింహారావు ను డిల్లీ పీఠం మీద కూర్చోబెట్టింది సోనియా గాంధీ.పీవీ నరసింహారావు ను ప్రధానిని చేసినందుకు కేసీఆర్ బొమ్మలు పెట్టారు. స్వతంత్ర ఉద్యమం లో మీ పాత్ర ఏంటిదో చెప్పాలి.

బండి సంజయ్ చరిత్ర చదువుకో ఇంకో సారి మాట్లాడితే మీకు విలువ ఉండదు..ఇంకో సారి రాహుల్ గాంధీ మతం కులం గురించి మాట్లాడితే మీ మాటకు విలువ ఉండదు.

# రాహుల్ తో రేవంత్ భేటీ - ఇక "గ్యాప్" లేనట్లే !



**సత్యమేవ జయతే**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చాలా కాలంగా తమ పార్టీ పెద్ద రాహుల్ గాంధీని కలవకపోవడం చర్చనీయాంశంగా మారింది. వారిద్దరి మధ్య గ్యాప్ పెరిగిపోయిందన్న ప్రచారానికి కారణం అయింది. అయితే అలాంటి గ్యాప్ లేదని శనివారం రేవంత్ రెడ్డి చేతలతో క్లారిటీ ఇచ్చారు. టెన్ జనపథ్‌లో రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. చాలా రోజులుగా రేవంత్ రెడ్డి.. రాహుల్ ను ప్రత్యేకంగా కలిసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికి ఆయనకు చాన్స్ వచ్చింది.కులగణన అనేది రాహుల్ ఆలోచన అని దాన్ని తాము త్రికరణ శుద్ధితో అమలు చేస్తామని రేవంత్ చెబుతున్నారు. దాని కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటానని చెబుతున్నారు. ఈ క్రమంలో కులగణన చేశామని.. పాల్గొనని వారి కోసం మరోసారి చేస్తున్నామని రిపోర్టు రాహుల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వంలో తీసుకుంటున్న చర్యలు.. అమలు చేస్తున్న పథకాలపైనా రేవంత్ ఓ నివేదికను రాహుల్ కు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. బీసీ కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేసినందున రెండు సభలు పెట్టాలనుకుంటున్న రేవంత్ రెడ్డి వాటికి రావాలని రాహుల్ ను పిలిచినట్లుగా తెలుస్తోంది.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి అదానితో ఎక్కువగా క్లోజ్ గా ఉంటున్నారు. ఇది రాహుల్ ను అసంతృప్తికి గురి చేసిందని అందుకే ఆయనతో భేటీకి ఇంత కాలం ఆసక్తి చూపించలేదని అంటున్నారు.అయితే అన్ని ర కాల ప్రయత్నాలు చేసిన రేవంత్ చివరికి గ్యాప్ ప్రచారాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు రాహుల్ తో సమావేశమయ్యారు. లోపల ఏం జరిగిందో వారికి తప్ప ఎవరికి తెలియదు. వారి మధ్య గ్యాప్ ఉందో లేదో వారికే తెలుసు. భేటీ కాని కారణంగా గ్యాప్ ఉందని అనుకునే అవకాశం లేకుండా రేవంత్ అ భేటీ పూర్తి చేశారు.

# ముగిసిన రేగోడు ప్రీమియర్ లీగ్




**సత్యమేవ జయతే- రేగోడు**రేగోడు మండలంలోని క్రికెట్ ఆటలు మేలింగ్ వజ్రాలను వెలికి తీసే లక్ష్యంగా నిర్వహించినటువంటి రేగోడు ప్రీమియర్ లీగ్ ఆదివారం అట్ట ఆసంగా ముగిసింది. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలకు 6 ఫ్రాంచైజీలు రాగా రెండు రోజులు లీక్స్ నీ నిర్వాహకులు నిర్వహించారు. వరల్డ్ వైడ్ ప్రీమియర్ లీగ్ స్థాయిలో ఆటగాళ్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి వారిని పద్ధతిగా వేలంపాటలు సైతం కొనుగోలు ప్రక్రియను నిర్వహించి ఫ్రాంచైజీలు ఆటగాలను తీసుకున్నారు. ఈ రేగోడు ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ లో ఫైనల్ కీ ఇమేజ్ ఫోటోగ్రఫీ మరియు పవర్ డీజే 97 ప్లస్ టీమ్స్ రాగా ఇమేజ్ ఫోటోగ్రఫీ ఫైనల్ కప్ కైవసం చేసుకుంది. ట్రోఫీ బహుకరణ కార్యక్రమానికి మండలంలోని రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై అన్నరు మరియు విన్నర్లకి ట్రోపీని బహుకరరించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, కోఆప్షన్ చోటు మియా, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్ మరియు అనిత రామా గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నాగేంద్రరావుకులకర్ణి, వట్పల్లి ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రదీప్ పాటిల్, అలిగే ఆనంద్, ఫ్రాంచైజీ ఓనర్స్ అఖిల్ మియా, పూర్ణచందర్, లడ్డు లక్ష్మణ్, నరేష్, దిగంబర్, సంతోష్ రావు, నిర్వాకులు కర్ణకోటి మహేష్, కొండాపురం మధు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డితో భేటీ అయిన వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి....



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి మరియు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారితో ప్రత్యేకంగా బేటీ అయ్యారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలపై సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలనారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు..

## ఆదివారం సదాశివపేట టౌన్‌లో సదాశివపేట పట్టభద్రుల సంఘం ప్రెస్‌మీట్




**సత్యమేవ జయతే- సదాశివపేట్** ఆదివారం సదాశివపేట టౌన్‌లో సదాశివపేట పట్టభద్రుల సంఘం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు, ఇందులో పోటీలో ఉన్న అభ్యర్థులకు పట్టభద్రుల సమస్యలే ప్రధాన అజెండా. సదాశివపేట పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు విశాల్ మాట్లాడుతూ సదాశివపేట చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల్లో స్థానిక గ్రాడ్యుయేట్లకు స్థానికంగా ఉపాధి కల్పించాలని, పాఠశాలల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులకు తక్కువ జీతాలు వస్తున్నాయని, ప్రైవేట్ ట్రాచర్లకు న్యాయం చేయాలని, పట్టభద్రుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ సెక్రటరీరాధా కృష్ణ మధుకర్ రెడ్డి, పరమాత, విజయ్,సర్వర్ పాద,సుధా కృష్ణ సర్వర్ పాషా.

సత్యమేవ జయతే



## నేడు భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం -అనంతరం తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేక్ కటింగ్



**సత్యమేవ జయతే- ఖానాపూర్** తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి. జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారి. ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు ఖానాపూర్ పట్టణంలోని భూక్యా జాన్సన్ నాయక్ గారి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో చెట్లు నాటే కార్యక్రమం అనంతరం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేక్ కటింగ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి కార్యక్రమం కలదు. కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలందరూ తప్పక పాల్గొనాలని మనవి..

నేడు భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం -అనంతరం తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేక్ కటింగ్





సత్యమేవ జయతే- ఖానాపూర్ తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి. జన్మదినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారి. ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు ఖానాపూర్ పట్టణంలోని భూక్యా జాన్సన్ నాయక్ గారి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో చెట్లు నాటే కార్యక్రమం అనంతరం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేక్ కటింగ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి కార్యక్రమం కలదు. కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలందరూ తప్పక పాల్గొనాలని మనవి..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు





**సత్యమేవజయతే నారాయణఖేడ్**రేగోడ్ మండల%డ% గ్రామ ఆప్తులు వెంకటేశ ఆచారి కుమారుడు నరేష్ ఆచారి వివాహం లక్ష్మీ నగర్ గ్రామంలోని ప్రగతి ఫంక్షన్ హాల్లో ఈరోజు హాజరై వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి

ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆకాష్ పాటిల్ మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కిషన్ నాయక్, వీరారెడ్డి, అనిల్,అల్లబక్షి, నారాయణ మేస్త్రి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు

## తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు : రెడ్డపాకుల శివశంకర్



**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ : ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో స్వేరోస్ నాయకులు ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు....ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ స్వేరోస్ నాయకులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు, ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు స్వేరోస్ నాయకులను చూసి రాష్ట్ర ప్రభుత్వానికి భయం పడుతుందని తెలియజేశారు,రానున్న రోజులలో జిల్లా వ్యాప్తంగా స్వేరోస్ నెట్వర్క్ బలోపేతం చేసి కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని స్వేరోస్ నాయకులని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేమాన్ మోహన్,జాయింట్ సెక్రెటరీ మిద్ద ధర్మరాజు, మీదింటి సురేందర్, కోశాధికారి బొల్లె రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాము, అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షులు కొండనాగుల కృష్ణ, ఆలేరు మల్లేష్,నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, వంగూర్ మండల అధ్యక్షులు కాసిం,రాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో నాయకుల పై తప్పుడు కేసులు ఎత్తివేయాలి : నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్

**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ : గత కొద్ది రోజుల క్రితం తెలకపల్లి మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత గురయ్యారని సమాచారంతో వెళ్లిన స్వేరో నాయకుల పై తప్పుడు కేసు వేసినందుకుగాను నాగర్కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా నాయకులు మీదింటి సురేందర్ మాట్లాడుతూ స్వేరో నాయకుల పై తప్పుడు కేసులు బనాయిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రష్మీ గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు,విద్యార్థుల పక్షాన వసతులు కల్పించమని అడిగిన నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ పై కేసు పెట్టడం ఏంటని ప్రశ్నించారు?, తప్పుడు కేసులు స్వేరోస్ ని వేయలేమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మిద్దె ధర్మరాజు మాట్లాడుతూ రాజకీయ కుట్రతోనే శివశంకర్ పై తప్పుడు కేసు నమోదు చేశారని తెలియజేశారు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలకపల్లి మండలంలో 12 మంది పంచాయతీ కార్యదర్శులను డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేసిన విషయాన్ని లేవనెత్తినందుకు, ఇటువంటి కేసులను స్వేరోస్ పై



బనయించి,నాయకులను ఇబ్బంది పెట్టిలే చేస్తున్నారని తెలియజేశారు.ప్రజల పక్షాన నిలబడ్డ స్వేరోస్ నాయకులపై ఉన్న తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్, ఉపాధ్యక్షులు వడ్డేమాన్ మోహన్, కోశాధికారి బొల్లె రమేష్,కృష్ణ,సంపత్ కుమార్, మల్లేష్,రాము, కాశీం, రాజు, వీరస్వామి, రమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఈ తెలంగాణకు పట్టిన ఒక శని.. రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : కాంగ్రెస్ ఈ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన ఒక శని అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఒకప్పుడు గురుకులాల్లో చదవడానికి లక్షల మంది పిల్లలు పోటీపడేవారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి అడ్మిషన్ల కోసం సెక్రటరీ ఆఫీసు ముందు అర్ధరాత్రి వరకు పడిగాపులు కాసే వారని గుర్తుచేశారు. తమ పిల్లల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడం కోసం, ప్రైవేట్ సంస్థలకు లక్షలాది రూపాయలు ఖర్చుచేయకుండా నాణ్యమైన విద్య పొందేవారని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ అద్భుతమైన ఫలితాలు సాధించేవారని చెప్పారు. కానీ ఇప్పుడు గురుకులాల్లో ప్రతిరోజూ ఏదో ఒక సమస్య కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫుడ్ పాయిజన్ కేసులు, విద్యార్థి ఆత్మహత్యలు, పాము కాటు సంఘటనలు, ఎలుకల బెడద.. ఫలితంగా చివరి తేదిని ఎన్ని సార్లు పొడిగించినా ఐదో తరగతి దరఖాస్తులు 80 వేలు కూడా దాటలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఇవన్నీ కేవలం ఒక ఏడాదిలోనే జరగడం గమనార్హమని పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల జీవితాలు ఆగమైనయని.. భవిష్యత్తుకు భరోసా లేదని.. ఏం తినాలన్నా, ఏ అనారోగ్యం పాలవుతారోనని ఆందోళన నెలకొందని మండిపడ్డారు. ఏ సమయంలో ఏ సంఘటన జరిగి ఆత్మహత్య చేసుకుంటారోననే భయం, పిల్లలు తల్లితండ్రులలో నెలకొందని అన్నారు. ఈ దుస్థితిపై అడిగితే కేసులు పెడుతున్నారని భయం ఉందన్నారు. ఇదంతా కేవలం నిర్లక్ష్యం, వివక్ష, అనాలోచిత విధానాల



వల్ల జరుగుతున్నవేనని పేర్కొన్నారు.రాష్ట్రంలోని గురుకులాల్లో ఇంత జరిగినా కాంగ్రెస్ కు పట్టింపులేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క సమీక్ష కూడా చేయలేదని.. చేసినా అది కేవలం ఫోటోల కోసమే అని అన్నారు. కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేసిన గురుకులాలను, ఆగం చేయాలనే కోరిక, పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేయాలనే దుర్మార్గపు ఆలోచన నిజం అవుతున్నదనే సంతోషం వారిలో ఉండవచ్చని మండిపడ్డారు. కానీ ఈ పేద ప్రజలు మిమ్మల్ని విడిచిపెట్టరని.. మీరు చేస్తున్న ఈ దారుణాలను మరిచిపోరని హెచ్చరించారు. పేదల వ్యతిరేక పాలన అంతమయ్యేవరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని.. తెలంగాణను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

ఫుడ్ పాయిజన్ కేసులు, విద్యార్థి ఆత్మహత్యలు, పాము కాటు సంఘటనలు, ఎలుకల బెడద.. ఫలితంగా చివరి తేదిని ఎన్ని సార్లు పొడిగించినా ఐదో తరగతి దరఖాస్తులు 80 వేలు కూడా దాటలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఇవన్నీ కేవలం ఒక ఏడాదిలోనే జరగడం గమనార్హమని పేర్కొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల జీవితాలు ఆగమైనయని.. భవిష్యత్తుకు భరోసా లేదని.. ఏం తినాలన్నా, ఏ అనారోగ్యం పాలవుతారోనని ఆందోళన నెలకొందని మండిపడ్డారు. ఏ సమయంలో ఏ సంఘటన జరిగి ఆత్మహత్య చేసుకుంటారోననే భయం, పిల్లలు తల్లితండ్రులలో నెలకొందని అన్నారు. ఈ దుస్థితిపై అడిగితే కేసులు పెడుతున్నారని భయం ఉందన్నారు. ఇదంతా కేవలం నిర్లక్ష్యం, వివక్ష, అనాలోచిత విధానాల వల్ల జరుగుతున్నవేనని పేర్కొన్నారు.
రాష్ట్రంలోని గురుకులాల్లో ఇంత జరిగినా కాంగ్రెస్ కు పట్టింపులేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క సమీక్ష కూడా చేయలేదని.. చేసినా అది కేవలం ఫోటోల కోసమే అని అన్నారు. కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేసిన గురుకులాలను, ఆగం చేయాలనే కోరిక, పేదలకు నాణ్యమైన విద్యను దూరం చేయాలనే దుర్మార్గపు ఆలోచన నిజం అవుతున్నదనే సంతోషం వారిలో ఉండవచ్చని మండిపడ్డారు. కానీ ఈ పేద ప్రజలు మిమ్మల్ని విడిచిపెట్టరని.. మీరు చేస్తున్న ఈ దారుణాలను మరిచిపోరని హెచ్చరించారు. పేదల వ్యతిరేక పాలన అంతమయ్యేవరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని.. తెలంగాణను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## ఫిర్యాదు చేసేందుకు వెళ్తే.. మహిళను లాఠీతో చితకబాదిన బోధన్ రూరల్ సీఐ!



**సత్యమేవ జయతే - బోధన్** బోధన్ : బోధన్ రూరల్ సీఐ విజయ్‌కుమార్ దాష్టీకం తాజాగా వెలుగులోకి వచ్చింది. పర్స్ పోయిందని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళకు సాయం చేయాల్సిందిపోయి ఆమెపై కర్కశంగా వ్యవహరించాడు. నాకే ఫిర్యాదు చేస్తావా అంటూ బాధితురాలి తొడ, పిరుదుల భాగంలో వాతలు వచ్చేలా లాఠీతో దారుణంగా కొట్టాడు. అయితే, బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అండతోనే సీఐ విజయ్‌కుమార్ ఇంతగా రెచ్చిపోతున్నాడని తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన బోయ భాగ్య అనే మహిళ తన కుమారుడితో కలిసి ఎడపల్లి మండలం జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లింది. తన కొడుక్కి ఆటబొమ్మలు కొనిచ్చే సమయంలో తన పర్సు పోయిందని భాగ్య గుర్తించింది. వెంటనే అక్కడే జాతరలో కనిపించిన కానిస్టేబుళ్లకు చెప్పింది. వాళ్లు కాసేపు వెతికారు.. కానీ ఎక్కడా పర్సు దొరకలేదు.

అదే సమయంలో బ్రహ్మోత్సవాల డ్యూటీకి వచ్చి ఔట్‌పోస్టులో ఉన్న బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు దగ్గరకు భాగ్య వెళ్లి జరిగిన విషయం చెప్పింది. తన పర్సులో రూ.300, ఇంటి తాళం ఉన్నాయని తెలిపింది. కానీ ఆమెకు సాయం చేయాల్సిందిపోయి సీఐ కర్కశంగా వ్యవహరించాడు. ఫిర్యాదు చేసిన మహిళను దూషిస్తూ.. అనవసరంగా రాద్ధాంతం చేస్తావా అంటూ లాఠీతో మహిళ అనే కనికరం చూడకుండా విచక్షణారహితంగా చితకబాదాడు.

## అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య



**సత్యమేవ జయతే -సంగారెడ్డి :** అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే..అమీన్‌పూర్‌లో నివాసముంటున్న బానోతు గోపాల్ నాయక్ (42)ను సొంత బావమరిది నరేష్ నాయక్ తన మిత్రునితో కలిసి హత్య చేశాడు. మృతదేహాన్ని అమీన్‌పూర్ పరిధిలోని స్మశాన వాటికలో వదిలి వెళ్లారు. బావ, బామ్మర్ది కలిసి జేసీబీ వాహనాన్ని కొనుగోలు చేశారు. బావను హత్య చేస్తే అతని పేరుపై ఉన్న జేసీబీ ఇన్స్‌రెన్స్ మాఫీ అవుతుందని హత్య చేసినట్లు సమాచారం. కాగా,వీరి స్వగ్రామం మెదక్ జిల్లా పాపన్నపేట్‌కు చెందిన వారిగా గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భర్త కళ్లెదుటే భార్యపై అత్యాచారం..



**సత్యమేవ జయతే సంగారెడ్డి :** భర్త కళ్లెదుటే భార్యపై అత్యాచారం చేశాడు ఓ యువకుడు. ఈ దారుణ ఘటన సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లాకు చెందిన ఓ 37 ఏండ్ల మహిళ తన భర్తతో కలిసి.. సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు కాలినడకన అనంతపూర్ జిల్లాలోని నేరడిగొండకు వెళ్లింది. శుక్రవారం రాత్రి సంగారెడ్డికి తిరిగొచ్చారు దంపతులు. అయితే ఇక రాత్రి కావడంతో విశ్రాంతి తీసుకుందామని సంగారెడ్డి రూరల్ పీఎస్ పరిధిలోని పసల్‌వాడీ వద్ద ఉన్న ఆలయంలో బస చేశారు.అక్కడే ఉన్న ఓ యువకుడు.. ఆ గిరిజన మహిళపై కన్నేశాడు. భర్తపై రాళ్లతో దాడి చేసి ఆమెను సమీపంలో ఉన్న పొలాల్లోకి లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆ దుండగుడు పారిపోయాడు. దంపతులు 100కు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. దంపతులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు తమిళనాడుకు చెందిన మాధవన్‌గా గుర్తించారు. కొన్నేండ్ల క్రితం బతుకుదెరువు కోసం సంగారెడ్డికి మాధవన్ వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రస్తుతం ఇక్కడ పెయింటర్‌గా పని చేస్తున్నాడు. ఇక నిందితుడిని కోర్టు ముందు హాజరుపరిచారు పోలీసులు.

## కీర్తిశేషులు న్యాయవాది కిషన్ రావు చిత్రపటానికి నివాళులు -అర్పించిన అబ్దుల్ రహీమ్,వై.పండరి



**సత్యమేవ జయతే- నాగలిగిద్ద**

నాగల్ గిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిసాన్ రావు గారి దశదిన కార్యం కార్యక్రమం వారి నివాస గృహం ఎస్గి లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

అబ్దుల్ రహీం,ప్రధాన కార్యదర్శి వై పండరీ లు వారి కుమారులు అవినాష్ బంధుమిత్రులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కిషన్ రావు గారి ఆత్మకు శాంతి కలిగించాలని భగవంతునితో వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు.

## మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





**సత్యమేవ జయతే- హనుమకొండ**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోశ్కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు. గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. రేపు కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని,సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** పేదేముల్ పోలీసు స్టేషన్ పరిధి లో రోడ్డు ప్రమాదం జరిగింది ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం కోట్ బాస్ పల్లి కి చెందిన ముద్దగల్ల బాలకృష్ణ 28 హైదరాబాద్ ఉంటూ కారు డ్రైవర్ గా పని చేస్తున్నడు. ఆదివారం గ్రామానికి వెళ్ళు తున్నపుడు బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కకు వెళ్ళడం తో బాలకృష్ణ తీవ్రంగా గాయ పడి మృతి చెందాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## పోంజీ స్కామ్ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

### పెట్టుబడుల పేరిట 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు

### ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థ కుంభకోణం

### గత నెల 15న బోర్డు తిప్పేసిన సంస్థ

పోంజీ స్కామ్ కేసులో సైబరాబాద్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ కావ్య నల్లూరి, వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలను సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు.

వీరు పెట్టుబడుల పేరిట 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు చేసినట్టు గుర్తించారు. భారీ ఎత్తున వసూలు చేసినప్పటికీ, తిరిగి డిపాజిటర్లకు రూ.850 కోట్లు మాత్రమే చెల్లించారు. వసూలు చేసిన డబ్బును 14 షెల్ కంపెనీలకు బదిలీ చేశారు.

ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కంపెనీ జనవరి 15న బోర్డు తిప్పేయడంతో డిపాజిటర్లు లబోదిబోమన్నారు. సైబరాబాద్ పోలీసులు ఈ కేసులో మొత్తం 20 మందిని నిందితులుగా చేర్చారు.

## ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన ఉస్మానియా వైద్యులు

### ౧- ఈ సంఘటన రాష్ట్ర వైద్యానికి శాఖ మంత్రి కి తెలియడంతో

### ౨ వెంటనే ఆగ్రహానికి గురై అనారోగ్యంతో ఉన్న మహిళకు వెంటనే చికిత్స చేయించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సత్యమేవ జయతే/ మహబూబ్నగర్ జిల్లా** మహబూబ్ నగర్ జిల్లా మారేడుపల్లి కి చెందిన ప్రమీల అనే మహిళ అనారోగ్యంతో ఉస్మానియా ఆసుపత్రికి వెళ్తే ఆమెకు ఆధార్ కార్డు లేదని వైద్యం చేయడానికి నిరాకరించిన ఘటనపై పత్రికలో వచ్చిన వార్త కథనంపై ఉస్మానియా ఆస్పత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రమీలకు వెంటనే మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా ఉస్మానియా ఆసుపత్రి సూపరి%శీ%టే%శీ%డెంట్ ను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రమీలకు మెరుగైన వైద్యాన్ని ఉదయం నుంచి అందించడం జరుగుతుంది. ప్రమీల ఆరోగ్యం క్రమంగా మెరుగైందని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి తెలియజేశారు.

## అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్**సిర్గాపూర్ మండల పరిధిలోని బొక్కాస్ గాం గ్రామ నివాసి బాల్ రెడ్డి తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు యాదవ్ రెడ్డి, మోహన్ రెడ్డి,జయరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో యువనేత సాగర్ షేట్కార్ స్వామి



**సత్యమేవజయతే మనూర్** మనూర్ మండల్ తొర్నల్ గ్రామానికి చెందిన శివయ్య స్వామి గారి నారాయణాఖేడ్ లో నూతన గృహప్రవేశం కార్యక్రమం లో లియువనేత సాగర్ షేట్కార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు వారితో మల్లికార్జున పటేల్, మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,సిర్గాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి,మాజీ సర్పంచ్ రేవణయ్య స్వామి,మనోజ్ పటేల్,చందు పటేల్, ఖలేద్ తదితరులు కలరు

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**సత్య మేవ జయతే మనూర్**

గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రేపు 17/02/2025 రోజున ఉదయం 11 గంటలకు గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుచున్నది. కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము..

# 119 మందితో అమృత్‌సర్‌లో ల్యాండ్ కాబోతున్న మరో అమెరికా విమానం..!



భారత్-అమెరికా మధ్య హాట్ డిబేట్- అక్రమ వలసలు. అక్రమంగా వలసవచ్చిన తర్వాత తరిమికొడతామని ట్రంప్ గర్జిస్తున్నారు. అమెరికాలో అక్రమ వలసదారుల వేట మొదలైంది. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. ఎవరి దగ్గరైనా సరైన పత్రాలు లేకపోతే.. అక్కడికక్కడే వాళ్లకు బేడీలు వేసి తరలిస్తున్నారు. అప్పటికప్పుడే వాళ్లను, వారి వారి దేశాలకు తరలిస్తున్నారు. ఇదంతా యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు.అక్రమ వలసదారుల తరలింపులో వెనక్కి తగ్గేదే లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. ఇప్పటికే 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపిన ట్రంప్ ప్రభుత్వం.. మరో రెండు విమానాల్లో ఇంకొంత మందిని భారత్‌కు తరలిస్తోంది. ఇందులో తొలి విమానం సీ-17 గ్లోబ్ మాస్టర్-3..119 మందితో అమృత్‌సర్‌లో దిగనుంది. ఈ 119 మందిలో 67 మంది పంజాబ్‌కు చెందినవారు కాగా.. మిగిలిన వారు ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు. ఇక మరో విమానంలో ఎంత మందిని తరలించనున్నది ఇంకా ప్రకటించలేదు. 104 మంది అక్రమ వలసదారులతో వచ్చిన తొలి విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవగా.. ఇప్పుడు వస్తున్న రెండు విమానాలు కూడా అక్కడే ల్యాండ్ కానున్నాయి. అయితే అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను తీసుకువస్తున్న విమానాలు.. పంజాబ్‌లోని అమృత్‌సర్‌కే ఎందుకు వస్తున్నాయి..? గుజరాత్, హర్యానా, ఢిల్లీకి ఎందుకు వెళ్లడం లేదు..? ఇప్పుడు ఈ విషయం మీదే రాజకీయ వివాదం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం కావాలనే అక్రమ వలసదారుల విమానాలను అమృత్‌సర్‌కు పంపిస్తోందని పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌సింగ్ ఆరోపిస్తున్నారు. పంజాబ్ పేరు చెడగొట్టేందుకే బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపడుతున్నారు. పంజాబీలు మాత్రమే అక్రమంగా వలస వెళతారని ప్రచారం చేయడానికే మోదీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు.అటు బీజేపీ మాత్రం..పంజాబ్ సీఎం ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తోంది. యూఎస్ నుంచి వచ్చే విమానాలకు అమృత్‌సర్ దగ్గర కాబట్టే ఆ విమానాశ్రయాన్ని ఎంచుకున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ తెలిపారు. ఇటువంటి సున్నితమైన విషయాలను రాజకీయ లబ్ధి గురించి వినియోగించుకోవడం సరైన చర్య కాదని మండిపడ్డారు. భగవంత్ మాన్ ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్టుగా నడుచుకోవాలని ఆర్పీ సింగ్ సూచించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు దేశ భద్రత గురించి ఎప్పుడూ పట్టించుకోరని, రాజకీయాలు చేయడానికి ఎక్కడ అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటారని ఆర్పీ సింగ్ మండిపడ్డారు.

అయితే నేతల విమర్శలను పక్కన పెడితే.. అమెరికా నుండి బయల్దేరిన విమానాలకు.. పంజాబ్‌లోని అమృత్‌సర్ ఎయిర్‌పోర్టే దగ్గర. కాబట్టి అక్కడే ఆ విమానాలు ల్యాండ్ అవుతున్నాయని ఏవియేషన్ నిపుణులు చెబుతున్నారు. 104 మంది భారతీయులతో గత వారం వచ్చిన యూఎస్ సైనిక విమానం.. అమెరికాలోని టెక్సాస్ నుండి బయల్దేరింది. అక్కడి నుండి 8,420 కిలోమీటర్లు ప్రయాణం చేసి.. జర్మనీలోని రామ్‌స్టెన్ ఎయిర్‌బేస్‌లో హాల్ట్ తీసుకుంది. అక్రమ వలసదారులు కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం రామ్‌స్టెన్ ఎయిర్‌బేస్ నుండి బయల్దేరి, 5 వేల 805 కిలోమీటర్ల దూరంలోని అమృత్‌సర్‌కు చేరుకుంది. ఇప్పుడు వస్తున్న విమానాలు కూడా ఇదే తరహాలో వచ్చే అవకాశం ఉంది.

మరోవైపు మోదీ ప్రభుత్వం కూడా..అమెరికాలో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించిన మోదీ.. ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. అక్రమ వలసదారుల అంశంలో ట్రంప్ చర్యలకు మోదీ మద్దతు పలకడంతో అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల గుర్తింపు, వారిని స్వదేశానికి పంపించే ప్రక్రియ వేగవంతం కానుంది. అమెరికాలో మొత్తం 1.4 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్టు అంచనా. వారిలో 7 లక్షలకు పైగా భారతీయులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ట్రంప్ చర్యల కారణంగా వారందరూ కూడా స్వదేశానికి రాక తప్పని పరిస్థితి నెలకొంది.

# జయలలిత ఆస్తులు అప్పగింత.. మొత్తం ఎన్ని కేజీల బంగారం ఉందో తెలుసా..?



కర్ణాటక సీబీఐ కోర్టు ఆధీనంలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఆస్తులను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు.. ప్రస్తుతం వాటి విలువ లెక్కగట్టే పనిలో ఉన్నారు అధికారులు. దివంగత జజలలిత. అవినీతి కేసులో జైలుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో స్వాధీనం చేసుకున్న కిలోల కొద్దీ బంగారం, వెండి ఇన్నాళ్లు కర్ణాటక సిబిఐ కోర్టు వద్దే ఉంది.. అయితే.. ఇప్పుడు ఆ బంగారాన్ని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని నిర్ణయించడంతో వాటి లెక్కింపు మొదలైంది.

ఏఐడీఎంకేలో కీలకంగా ఉన్న దివంగత జయలలిత 1991లో తొలిసారి తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1996లో అధికారంలోకి వచ్చిన డీఎంకే హయాంలో ఆమె ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని ఆరోపిస్తూ కేసు నమోదైంది. జయలలిత దత్తపుత్రుడిగా చెప్పబడే సుధాకరన్ వివాహం 1995లో ఒక వేడుకగా అంగరంగవైభవంగా జరిగింది. ఆతర్వాత డీఎంకే అధికారంలోకి రాగానే అవినీతి అక్రమాల కేసు నమోదైంది. జయలలితతోపాటు ఆమె సన్నిహితురాలు శశికళ, సుధాకరన్, ఇళవరసి నలుగురిపై కూడా నమోదైంది. కేసు విచారణ తమిళనాడులో ఉంటే ప్రభావితం ఉంటుందన్న పిటిషన్ తో కర్ణాటక కోర్టుకు బదిలీ కాగా అక్కడే విచారణ జరిగింది. ఈ కేసును బెంగళూరులోని ప్రత్యేక కోర్టు దర్యాప్తు చేస్తుండగా, 2014లో వారందరికీ నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కర్ణాటక హైకోర్టు అప్పీలు చేయడంతో శిక్షను రద్దు చేసింది. కానీ ఈ ఉత్తర్వును కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. జయలలిత సహా నలుగురికి బెంగళూరు ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. కానీ సుప్రీంకోర్టు తీర్పు రాకముందే, జయలలిత అనారోగ్యంతో డిసెంబర్ 5, 2016న మరణించారు. దీని తరువాత, ముగ్గురూ %-% శశికళ, ఇళవరసి. సుధాకరన్ బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. వారి మొత్తం శిక్ష పూర్తయిన తర్వాత వారిని విడుదల చేశారు.జయలలితపై ఉన్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో, ఆమె ఆస్తులన్నీ 2004లో కర్ణాటక ప్రభుత్వ ఖజానాకు బదిలీ అయ్యాయి. మొదట తమిళనాడులో ఉన్న కేసును కర్ణాటకకు బదిలీ చేసి, అక్కడ స్వాధీనం చేసుకున్న వస్తువులను కూడా అక్కడికే తీసుకెళ్లారు. ప్రస్తుతం బెంగళూరులోని ప్రభుత్వ ఖజానాలో జయలలిత ఆస్తుల్లో పది వేల చీరలు, 750 జతల చెప్పులు, ఖరీదైన గడియారాలు, బంగారు, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి.తాజాగా సీబీఐ కోర్టు జయలలిత నుంచి స్వాధీనం చేసుకున్న 27 కిలోల నగలు, 1562 ఎకరాల భూమిని ఫిబ్రవరి 14- 15 తేదీలలో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ఆదేశించింది. నగలు సహా పత్రాలను తీసుకెళ్లడానికి ఆదేశాలు వచ్చాయి.. దీంతో తమిళనాడు నుంచి ఏసీబీ అధికారులు పెట్టెలతో బెంగళూరుకు రావాలని ఆభరణాలను భద్రంగా తీసికువెళ్లేందుకు తగినంత భద్రత ఉండాలని.. ఆభరణాలను అంచనా వేయడానికి అప్రైజర్లు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు.. ప్రతిదీ సరిచూసుకున్న తర్వాతే వాటిని ఏసీబీ అప్పగించాలని కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన భద్రతా పనులను కర్ణాటక పోలీసులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించింది. శుక్రవారం బెంగళూరు లో తమిళనాడు నుంచి వచ్చిన అధికారులకు.. జయలలితకు చెందిన ఆభరణాలు, వస్తువులు.. ఆస్తుల పత్రాలను అప్పగించారు.జయలలిత ఆభరణాలను తిరిగి ఇచ్చే ప్రక్రియలో తమిళనాడు హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిపి విజిలెన్స్ హాజరయ్యారు. ఆభరణాలను తీసుకెళ్లడానికి 6 ట్రంక్‌లను తీసుకురాగా కోర్టు ఆదేశాలతో వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్‌ను తీసుకువచ్చారు. అధికారులు ఈరోజు కోర్టులోని వస్తువులను స్టాక్ చేస్తున్నారు. కర్ణాటకకు రూ. 5 కోట్ల వ్యాజ్య రుసుము ఇంకా చెల్లించాల్సి ఉంది. పట్టుచీరల విలువ కట్టేందుకు %ప్రా% కిరణ్ టెక్స్‌టైల్స్ ప్రతినిధులు, న్యాయవాదులు హాజరయ్యారు.

జయలలితకు చెందిన వస్తువుల్లో 468 రకాల బంగారం, వజ్రాలు పొదిగిన ఆభరణాలు ఉన్నాయి. 700 కిలోల బరువున్న వెండి ఆభరణాలు, 740 ఖరీదైన చెప్పులు, 10344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీల సెట్లు, 8 %ఎజ=%లు, 1 వీడియో కెమెరా, 4 %జణ% ప్లేయర్లు, 2 ఆడియో డెక్‌లు, 24 టూ-ఇన్-వన్ టేప్ రికార్డర్, 1040 వీడియో క్యాసెట్లు, 3 ఇనుప లాకర్లు ఉన్నాయి..

## కుంభమేళాలో ఫోన్ ఛార్జింగ్ బిజినెస్! గంటకు ఎంత సంపాదిస్తున్నాడో తెలిస్తే షాక్ అవుతారు

మహా కుంభ మేళా పుణ్యమా అని చాలా మంది మంచి ఉపాధి దొరుకుతోంది. అయితే.. ఎన్ని బిజినెస్ ఐడియాలు ఉన్నా.. కాస్త కొత్తగా ఆలోచిస్తే అద్భుతమైన ఆదాయం పొందవచ్చని నిరూపిస్తున్నాడు ఓ కుర్రాడు. ప్రయాగ్ రాజ్లో సెల్ ఫోన్ ఛార్జింగ్ బిజినెస్ పెట్టి గంటకు ఎంత సంపాదిస్తున్నాడో తెలిస్తే మీరు షాక్ గురి కావడం ఖాయం. కుంభ మేళా అయి పోయేలోపు అతను లక్షాధికారి అయిపోయేలా ఉన్నాడు.%ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా జరుగుతున్న విషయం తెలిసిందే. 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభ మేళాకు భక్తులు కోట్ల సంఖ్యలో పొటెత్తుతున్నారు. కుంభ మేళాలో పాల్గొని పవిత్రమైన త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇంకా చాలా మంది భక్తులు దేశ నలుమూలల నుంచి, అలాగే విదేశాల నుంచి కూడా కోట్ల మంది కుంభ మేళాలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్‌కు పయనమవుతున్నారు. కుంభ మేళాకు ఇంత పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో చాలా మంది చిరు ఉద్యోగులకు మంచి ఆదాయం కూడా సమకూరుతుంది. అంతమందికి అవసరమైన భోజనం, ఇతర చిన్న చిన్న అవసరాలను తీరుస్తూ, సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ కొన్ని వందల మంది మంచి ఆదాయం అందుకుంటున్నారు. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ చుట్టుపక్కల వాళ్లు కుంభ్ నగర్‌లో ఏదో ఒక చిన్న వ్యాపారం పెట్టుకున్నారు.అయితే ఓ కుర్రాడు మాత్రం చాలా డిఫెరెంట్‌గా ఆలోచించి.. ఫోన్ ఛార్జింగ్ బిజినెస్ పెట్టాడు. ఈ కాలంలో ఫోన్ లేని వాళ్లు ఎవరున్నారు చెప్పండి. అయితే ఎక్కడెక్కడి నుంచో వచ్చిన చాలా మంది భక్తులు ఫోన్‌లో ఛార్జింగ్ కోసం ఈ కుర్రాడి చుట్టూ గుమ్మిగూడుతున్నారు. ఒక్క ఫోన్‌కు గంట సేపు ఛార్జింగ్ పెట్టినందుకు రూ.50 తీసుకుంటున్నాడు. అలా ఓకేసారి ఓ 25 ఫోన్లకు ఛార్జింగ్ పెట్టేలా సాకెట్‌లు ఏర్పాటు చేసుకున్నాడు. ఎంత కాదన్న గంటకు వెయ్యి రుపాయాల పైనే సంపాదిస్తున్నాడు. రోజులో కనీసం 12 గంటల పాటు ఈ బిజినెస్ నడిపిస్తూ రెండు చేతులా ఇన్‌కమ్ పొందుతున్నాడు. ఈ మొబైల్ ఛార్జింగ్ బిజినెస్ ఐడియా సూపర్ అంటూ నెటిజన్లు కూడా ప్రశంసిస్తున్నారు. @%malaram_yadav_alampur%01 అనే ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో ఈ మొబైల్ ఫోన్ ఛార్జింగ్‌కు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. అది క్షణాల్లో వైరల్‌గా మారింది. కుంభ మేళా పుణ్యమా అని ఈ కుర్రాడు మంచి ఆదాయం పొందుతున్నాడు.

## వారెవ్వా ఆడాళ్లా మజాకా..? మందు తాగే మహిళలు ఈ రాష్ట్రంలోనే ఎక్కువట.. ఆసక్తికరమైన సర్వే

ఆడ మగా తేడా లేకుండా ఎక్కువగా మద్యం సేవిస్తున్నారనే విషయం గురించి మీరు ఎప్పుడైనా చర్చించి ఉండకపోవచ్చు..కానీ, ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఒక సర్వే ద్వారా వెలువడ్డాయి. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వే ద్వారా ఈ ప్రశ్నకు సమాధానం వెల్లడించింది. ఆ సర్వే రిపోర్ట్ ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. %దేశంలో ఏ రాష్ట్రం అత్యధికంగా మద్యం వినియోగిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఏ రాష్ట్రంలో ఆడ మగా తేడా లేకుండా ఎక్కువగా మద్యం సేవిస్తున్నారనే విషయం గురించి మీరు ఎప్పుడైనా చర్చించి ఉండకపోవచ్చు..కానీ, ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు ఒక సర్వే ద్వారా వెలువడ్డాయి. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వే ద్వారా ఈ ప్రశ్నకు సమాధానం వెల్లడించింది. ఆ సర్వే రిపోర్ట్ ఇప్పుడు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ సర్వే పూర్తి వివరాల్లోకి వెళితే..

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన సర్వేలో భారతదేశంలోని ఈశాన్య ప్రావిన్స్ రాష్ట్రాలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయని వెల్లడైంది. సర్వే ప్రకారం, ఇక్కడి మహిళలు ఎక్కువగా మద్యం సేవిస్తున్నారు.ఈ సర్వే ప్రకారం, అస్సాంలో మద్యం సేవించే మహిళల నిష్పత్తి అత్యధికంగా ఉంది. దేశంలో 15-49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో సగటు మద్యపానం 1.2 శాతం ఉండగా, అస్సాంలో ఈ సగటు 16.5 శాతానికి దగ్గరగా ఉంది. అస్సాం తర్వాత, మేఘాలయ ఈ జాబితాలో చోటు దక్కించుకుంది, ఇక్కడ 8.7 శాతం మహిళలు మద్యం తాగుతున్నారు. ఈ జాబితాలో అరుణాచల్ ప్రదేశ్ మూడవ స్థానంలో నిలిచింది.

## బి ఆర్ ఎస్ నేత ఇంటికి దశదిన కర్మలో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్..



బీఆర్ఎస్ నేత ఇంటికి స్పీకర్ ప్రసాద్ కుమార్..!

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెందిన బి ఆర్ ఎస్ నేత ఇంటికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లారు. మండల%శీ% లోని చే%శీ%గోల్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వేణు గౌడ్ రాకేష్ గౌడ్ నానమ్మ రాజమ్మ గౌడ్ ఇంటి వల్లే చనిపోయి%శీ%ది . ఆది వారం వేణు గౌడ్ నివాసం లో రాజమ్మ గౌడ్ దశ దిన కర్మలో పాల్గొనీ వారిని ధైర్యం చెప్పాడు . రాజమ్మ గౌడ్ కు నివాళులు అర్పించారు అదే విధంగా కుటు%శీ%బ సభ్యుల ను పరామర్శించిచారు తది తరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే మా బతుకులు బాగుపడ్డాయి.

-2008 డీఎస్సీ అభ్యర్థులు

-అభ్యర్థులను సన్మానించిన తుర్మామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు







**సత్యమేవ జయతే- వికారాబాద్** 2008 %ఱూజ% లో ఉపాధ్యాయ ఉద్యోగం పొంది కోర్టు కేసు వల్ల గత 17 సంవత్సరాల నుండి అనేక పోరాటాల తరువాత నేడు నియామక పత్రం అందుకోవడం జరిగింది

ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు ఉద్యోగాలు ఇస్తానని రెండు పర్యాయాలు మాటిచ్చి మోసం చేసిందు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో హామీలు భాగంగా సంవత్సరం గడవకముందే ఇచ్చిన మాటను నెరవేర్చిన 1382 కుటుంబాలను ఆదుకోవడం జరిగింది మా అభ్యర్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి గారికి గౌరవనీయులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి రుణపడి ఉంటామని ఆనందంతో కన్నీటి భాష్పాలు కార్చడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ

ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే చేసి చూపెడుతుంది అనడంలో సందేహం లేదు అని కొనియాడారు

## నిజమైన స్నేహితుడు / స్నేహితురాలు

నీడలా నీకు ఎప్పడు తోడు ఉండేవాడు
కడవరకు నిన్ను విడిపోని వాడు

నిస్వార్థానికి మారుపేరుగా నిలిచేవాడు
నీ మనసును పూర్తిగా చదివే వాడు.....

కష్టాలలో ఆదుకునేవాడు
నీ సంతోషాలను రెట్టింపు చేసేవాడు.....

నీ తప్పలను సరిదిద్దేవాడు
నీ ఉన్నతిని కోరే వాడు.....

స్నేహం విలువ తెలిసిన వాడు
నీ స్నేహానికి విలువిచ్చే వాడు.....

ప్రలోభాలకు లొంగని వాడు
చెప్పడు మాటలను లెక్క చేయని వాడు.....

నీ అభిమాన అనురాగ ఆప్యాయతలనే
నీ నిజమైన స్నేహానికి కొలమానాలుగా భావించేవాడు.....

కవిత రచన : సవిత

Manandari.com

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది. శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సరంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

### వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

### నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్ఎం1638, జేజీఎల్24423లే ఎక్కువ.

### బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్యాక్ప్లై ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%

తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.




### మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి. మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!

## ఎడిటోరియల్

# పెన్షన్ల గురించి

ప్రస్తుతం నయా ఉదారవాద వ్యవస్థ అధికోత్పత్తి సంక్షోభంలో తీవ్రంగా కూరుకుపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్వారా ఆ సంక్షోభాన్ని నివారించడానికి పూనుకోవచ్చు. అలా చేసినందువలన సామాన్య ప్రజలకు కాస్తంత గౌరవప్రదమైన జీవన పరిస్థితులను కల్పించినట్టూ ఔతుంది. కాని నయా ఉదారవాదం సంపన్నుల మీద పన్నులను పెంచడానికి ఒప్పుకోదు. అటు ద్రవ్య లోటును పెంచి ప్రభుత్వం ఖర్చు చేయడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈ నయా ఉదారవాద చట్రంలో ఆర్థిక వ్యవస్థ కొనసాగుతున్నంత కాలమూ పెన్షన్ సమస్యకు పరిష్కారం లభించదు. సంక్షోభాన్ని, దాని భారాలను ఎదిరించి పోరాడే క్రమంలో నూతన వ్యవస్థను నిర్మించుకోవడమే పరిష్కారం.మనకిప్పుడు ఒక వింత దృశ్యం కనిపిస్తోంది. ప్రపంచం లోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలోకెల్లా మనది అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రధానమంత్రి మొదలు ప్రభుత్వ అధికార ప్రతినిధులందరూ అదే పనిగా విసుగెత్తి పోయేలా ప్రచారం చేస్తూనే వున్నారు. త్వరలోనే అది 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ కానుందని, జిడిపి వృద్ధి రేటులో చైనానే మించిపోతుందని గొప్పలు పోతున్నారు. అదే ప్రభుత్వ ప్రతినిధులు, నాయకులు పాత పెన్షన్ విధానం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించే విషయం వచ్చేసరికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ప్రకటిస్తున్నారు. ఇక అసంఘటిత రంగంలో పని చేస్తూ, ఎటువంటి పెన్షన్ సదుపాయమూ లేని కోట్లాదిమంది కార్మికులకు సార్వత్రిక పెన్షన్ చెల్లించే సంగతి గురించి చెప్పేదేముంది? ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ తన దేశంలోని వృద్ధులకు పెన్షన్లు చెల్లించే పరిస్థితిలో లేదు. అంతే కాదు, తన దేశంలోని మాతృమూర్తులకు కడుపు నిండా తిండి పెట్టలేని స్థితిలో ఉంది. 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సులైన స్త్రీలలో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య, సంక్షేమ సర్వే వెల్లడించింది. ఇది 2019-20 నాటి సర్వే. ఇక ప్రపంచంలోనే అతి వేగంగా పెరుగుతున్న మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆకలి సూచికలో 125 దేశాలకు గాను 111వ స్థానంలో ఉంది. అంటే తన ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించలేని స్థితిలో ఉంది. కనీసం 2200 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని రోజూ పొందలేకపోతే అలాంటివారు నిష్ఠదరిద్రులుగా ఉన్నట్టేనని పాత ప్లానింగ్ కమిషన్ నిర్ధారించింది. ఆ విధంగా చూస్తే గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 80 శాతం మంది నిష్ఠదరిద్రులు ఉన్నారు. 2017-18 జాతీయ శాంపిల్ సర్వేలో ఈ విషయం బైటపడింది.కొత్త పెన్షన్ స్కీములో పెన్షన్ కోసం ఉద్యోగుల జీతాల నుండి ప్రతీ నెలా మినహాయిస్తున్నారు. పాత పెన్షన్ విధానం అటువంటిది కాదు. ఆ విధానం ప్రకారం పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు. దానిని చెల్లించే బాధ్యత యజమాని అయిన ప్రభుత్వానిదే. ఐతే ఆ పాత పెన్షన్ విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని అడుగుతున్న వారందరికీ ప్రభుత్వ అధికార ప్రతినిధులు, మంత్రులు అందరూ చెప్పున్న సమాధానం ఒక్కటే. "ప్రభుత్వం దగ్గర అంత స్తోమత లేదు". పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి రిటైర్ అయ్యేనాటికి అతనికి, లేదా ఆమెకు వచ్చే నెల జీతంలో బేసిక్ పే, కరువు భత్యం లెక్కించి, అందులో సగం పెన్షన్‌గా చెల్లించడం జరుగుతుంది. ఆ తర్వాత పెరిగే ధరలకు అనుగుణంగా ఆ పెన్షన్‌ను సవరిస్తారు. ధరల పెరుగుదల ప్రభావాన్ని పరిగణించి, నిజ పెన్షన్ విలువను అందుకు అనుగుణంగా లెక్కిస్తే ఆ పెన్షన్‌లో నిజానికి ఏ పెరుగుదలా లేనట్టే.ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ 6-7 శాతం చొప్పున ప్రతీ ఏడూ పెరుగుతోంది. కాని పెన్షనర్ల సంఖ్య అంత వేగంగా పెరగడం లేదు. అంటే జిడిపిలో పెన్షన్ కోసం చెల్లించే మొత్తం శాతం (జిడిపికి పెన్షన్ మొత్తానికి మధ్య నిష్పత్తి) ఏటికేడూ పడిపోతోందన్నమాట. అలా పడిపోతున్నప్పుడు ఆ పెన్షన్ చెల్లించడం ప్రభుత్వానికి ఏక్కు గడుస్తున్న కొద్దీ తేలిక కావాలి. ప్రభుత్వం చెప్పే లెక్కల్ని బట్టే ఇది నిర్ధారణ అవుతోంది. కాని, ఇందుకు పూర్తి విరుద్ధంగా పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయడం మోయలేని భారం అవుతుందని ఎందుకు ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారు? అంటే జిడిపి వృద్ధి వేగంగా ఉన్నకాలంలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బలహీనపడుతున్నట్టు అనుకోవాలి. ఏ విధంగా చూసినా, అలా అనుకోలేము. అసలు కారణం ఏమంటే, ఈ ప్రభుత్వం జిడిపిలో మరింత ఎక్కువ వాటా పెట్టుబడిదారులకు దక్కేలా చేయాలని భావిస్తోంది. అలా చేయడాన్ని సమర్థించుకోడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఒక వాదన ఉండనే వుంది. పెట్టుబడిదారులకు ఎంత ఎక్కువ వాటా దక్కితే అంత ఎక్కువగా వాళ్ళు పెట్టుబడులు పెట్టి జిడిపి మరింత ఎక్కువగా వృద్ధి చెందడానికి తోడ్పడతారు అన్నదే ఆ వాదన.

ఈ వాదన ఏ మాత్రమూ సమర్థనీయం కాదు. పెట్టుబడిదారులకు ఎక్కువ ధనాన్ని ఇస్తే వాళ్ళు ఎక్కువ పెట్టుబడులు పెడతారు అనే వాదన ఎంత పసలేనిదో దాదాపు ఒక శతాబ్దం క్రితమే బూర్జువా ఆర్థిక శాస్త్రవేత్త అయిన కీన్స్, పోలిష్ ఆర్థికవేత్త, మార్క్సిస్టు అయిన మైకెల్ కాలెక్కీ నిరూపించారు.

# కార్మిక సమ్మెలు - లెనిన్ బోధనలు



"కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి"మార్క్సిజం అనేది ఒకరిద్దరి మేధో సిద్ధాంతం కాదు, అది కార్మికవర్గ విముక్తి మార్గం. శ్రమజీవే సమస్త సంపదకు సృష్టికర్త. కార్మికుల శారీరక, మానసిక శ్రమలే సమాజ పురోగతికి రథచక్రాలు. అంతటి ఉన్నతోన్నతమైన కార్మికులు ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం లాంటి సకల అసమాన రుగ్మతల బారినుండి తనను తాను, తన చుట్టూ ఉన్న సకల జనావళిని విముక్తి చేసి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం నేటి చారిత్రక కర్తవ్యం అని మార్క్స్, ఎంగెల్స్ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు. వారు అందించిన మార్క్సిజం అనే వజ్రాయుధాన్ని చేపట్టి వర్గపోరాటమనే కదనరంగమందు అమానవీయమైన, నీతిబాహ్యమైన, లజ్జాకరమైన పెట్టుబడిదారీ వ్యవస్థను దునుమాడి ప్రపంచంలో మొట్టమొదటిసారి రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సాధింపచేసిన చిరస్మరణీయుడు లెనిన్. ఆయన అస్తమించి ఈ నెల 21 నాటికి వంద సంవత్సరాలు అవుతుంది. వంద సంవత్సరాల్లో సమాజం ఎంతగానో పురోగమించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, ఉత్పత్తి విధానంలో అద్భుతమైన ఆవిష్కరణలు జరిగాయి, జరుగుతున్నాయి. దీని ఫలితంగా సంపద పెద్దఎత్తున సృష్టించబడుతుంది. అయితే లెనిన్ జీవించిన నాటి కంటే నేడు అతి కొద్దిమంది దగ్గరే లక్షల కోట్లు పోగుబడుతుంటే, అత్యధిక మంది దారిద్ర్యం, పేదరికం లాంటి సర్వకష్టాలతో కునారిల్లుతున్నారు. ఈ స్థితి నుండి సమాజాన్ని సమూలంగా మార్చకుండా అత్యధికుల వేదనలు, రోదనలు, బాధలు, కన్నీళ్లు నిర్మూలించడం సాధ్యం కాదు. ఇందుకు లెనిన్ బోధనల నుండి ముఖ్యంగా కార్మిక సమ్మెలు, వాటి ప్రాధాన్యతల గురించి ఆయన ఏం చేయాలని చెప్పాడో విస్తృతంగా అధ్యయనం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న సమ్మెల నేపథ్యంలో ఇది మరింత అవసరం. అందుకు లెనిన్ శత వర్ధంతి సరైన సమయం. సమ్మెలు వాటి ప్రాధాన్యతల గురించి లెనిన్ అనేక సందర్భాల్లో వ్యాసాలు, కరపత్రాలు ప్రచురించారు. అందులో 1899లో 'సమ్మెలపై వైఖరి', 1901లో 'ఏం చేయాలి?', 1912లో 'ఆర్థిక, రాజకీయ సమ్మెల' గురించి రాసిన వ్యాసాలను నేటి నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి అధ్యయనం చేయడం, ఆచరించడం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత కాలం కార్మికవర్గ సమ్మెలు అనివార్యం అని లెనిన్ చెప్పాడు. ఎందుకంటే ఈ వ్యవస్థలో ఆస్తి అని చెప్పబడే భూమి, యంత్రాలు, పెట్టుబడి కొద్దిమంది దగ్గరే ఉంటాయి. "భూ యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను నియమించుకుంటారు. వారు మార్కెట్‌లో అమ్మడానికి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయిస్తారు. యజమానులు, కార్మికులకు, వారి కుటుంబాలు కనీస జీవనాన్ని గడపడానికి సరిపడ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు. అయితే కార్మికుడు తనకు ఇచ్చిన వేతనానికి మించి ఉత్పత్తి చేసే ప్రతిదీ ఫ్యాక్టరీ యజమానికి లాభంగా మారి అతని జేబులోకి వెళుతుంది. అత్యధికమంది ప్రజలు ఇతరులకు కూలి పని చేస్తారు. వారు తమ కోసం పని చేయరు. వేతనాల కోసం, యజమానుల కోసం పని చేస్తారు. యజమానులు ఎల్లప్పుడూ వేతనాలను తగ్గించాలని లేదా పెంచకుండా ఉండాలని చూస్తారు. కార్మికులకు ఎంత తక్కువ ఇస్తే, వారికి అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి, బిచ్చగాళ్ళుగా మారకుండా ఉండటానికి సాధ్యమైనంత ఎక్కువ వేతనం పొందడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, వేతనాలపై యజమానులు, కార్మికుల మధ్య నిరంతర పోరాటం జరుగుతూ వుంటుంది" అన్నాడు. పెరుగుతున్న ధరలు, పేదలకు దూరమవుతున్న ప్రభుత్వ సేవలు ఇప్పుడు పొందుతున్న వేతనాలను కూడా నిజవేతనాలుగా ఉంచవు. వేతనాల పెంపుదల పోరాటం పడిపోతున్న నిజవేతనాలను కాపాడుకోవడానికి, పెరుగుతున్న ధరల భారాలను తట్టుకోవడానికి కార్మికవర్గాన్ని అనివార్యంగా సమ్మెలకు, పోరాటాలకు సిద్ధంచేస్తుంది."1930 నాటి మహా మాంద్యం కారణంగా ఏర్పడిన ఆర్థిక వినాశనాన్ని పరిష్కరించడానికి, పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించే ప్రధాన లక్ష్యంతో సంక్షేమ రాజ్యం అనే కీన్స్ సిద్ధాంతం ఉద్భవించింది". సమ్మె పోరాటాలు వర్గ పోరాటాలుగా మారకుండా, తమ ఉనికిని ప్రశ్నార్థకం చేయకుండా ఉండడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు కార్మికులకు సమ్మె హక్కును ఇవ్వాల్సి వచ్చింది. అయితే సరళీకరణ విధానాల నేపథ్యంలో ఈ హక్కును కాలరాయడానికి ప్రపంచంలోని పెట్టుబడిదారీ దేశాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. "అయితే ఒక్క కార్మికుడు ఒంటరిగా పోరాటం చేయడం సాధ్యమేనా? శ్రామిక ప్రజల సంఖ్య పెరుగుతోంది: రైతులు నాశనం చేయబడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణం లేదా ఫ్యాక్టరీల వద్దకు చేరిపోతున్నారు. భూస్వాములు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు కార్మికుల ఉపాధిని దోచుకునే యంత్రాలను ప్రవేశపెడతాయి. నగరాలలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోంది. యజమానికి వ్యతిరేకంగా కార్మికుడు స్వయంగా పోరాడటం అసాధ్యం. కార్మికుడు వేతనాలు పెంచమని కోరితే లేదా వేతన కోతను అంగీకరించకపోతే వీరిని బయటకు పంపి అంతకంటే తక్కువ వేతనాలకు పని చేయడానికి ఆకలితో గేట్ల వద్ద అనేక మంది ఉంటారు" నిరుద్యోగాన్ని సృష్టించిన పాలకులే ఆ నిరుద్యోగ భూతాన్ని చూపి ఉపాధి పొందుతున్న కార్మికుల వేతనాలు పెంచకుండా అడ్డుకుంటారు. 125 ఏళ్ళ క్రితం లెనిన్ చెప్పిన మాటలు ఎంత అక్షర సత్యమో నేడు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె సజీవ సాక్ష్యం. "పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు ప్రతిఘటనను ప్రదర్శించలేనప్పుడు లేదా యజమానుల ఏకపక్ష చర్యలను అడ్డుకోలేనప్పుడు శ్రామిక ప్రజలపై భయంకరమైన అణచివేత కొనసాగుతుంది" అని హెచ్చరించాడు. కుల, మత, ప్రాంతీయ, భాషాభేదాల కంటే తమ ఐక్యతే తమకు రక్ష అని గుర్తించడం సంఘ చైతన్యం. ఈ చైతన్యం చేసే పోరాటాలు, సమ్మెల ద్వారా వర్గ చైతన్యం వస్తుందని ఇలా వివరించారు. "కార్మికుని వేతనాలు యజమాని, కార్మికుడి మధ్య ఒప్పందం ద్వారా నిర్ణయించబడతాయి. ఈ దశలో వ్యక్తిగతంగా కార్మికుడు శక్తిహీనుడు. అందుకే తమ డిమాండ్ల కోసం ఉమ్మడిగా పోరాడాలని అనుభవం నుండి కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు. యజమానులు వేతనాలు తగ్గించకుండా లేదా వేతనాలు పెంచుకునేందుకు సమ్మెలు నిర్వహించవలసి వస్తుంది. కార్మికులు సమ్మె చేయడం ద్వారా మాత్రమే ఉమ్మడిగా యజమానులను ప్రతిఘటించగలుగుతారు ఏదేమైనా, పెట్టుబడిదారీ సమాజం స్వభావం నుండి ఉత్పన్నమయ్యే సమ్మెలు, ఆ సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక-వర్గ పోరాటానికి నాందిగా మారతాయి" అన్నాడు. "సమ్మెలు పెట్టుబడిదారులలో ఎల్లప్పుడూ భయాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే అవి వారి ఆధిపత్యాన్ని అణగదొక్కుతాయి". అందువల్ల సమ్మెలను విచ్ఛిన్నం చేయడానికి తమ చేతుల్లోని సర్వ ఆయుధాలను వాడతారు. అధికారుల ద్వారా, పాలకపక్ష ప్రతినిధుల ద్వారా, పోలీసుల ద్వారా సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తారు. మీడియా, సోషల్ మీడియాను ఉపయోగించి సమ్మె చేస్తున్న కార్మికులపై, వారిని బలపరుస్తున్న కార్మికవర్గ పార్టీలపై దుష్ప్రచారాలు, అబద్ధపు కట్టుకథలు, నిందారోపణలు చేస్తారు. ఇందుకు తాజా ఉదాహరణలు మన రాష్ట్రంలో జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ ఆందోళనలు, మున్సిపల్, ఎస్ఎస్ఏ, అంగన్‌వాడీ కార్మికుల సమ్మెల సందర్భంగా జరుగుతున్న సంఘటనలు.

కార్మికులు తమ వర్గ చైతన్యాన్ని వేగంగా పెంచుకోవడానికి సమ్మెలు ఎలా తోడ్పడతాయంటే "ప్రతి సమ్మె కార్మికులకు వారి స్థితి నిరాశాజనకంగా లేదని, వారు ఒంటరిగా లేరని గుర్తుచేస్తుంది. సమ్మెలు, సమ్మె చేస్తున్న వారిపైనే కాకుండా వారి పొరుగున ఉన్న కార్మికులపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతాయి. సాధారణ, శాంతియుత సమయాల్లో కార్మికులు తన పనిని గొణుగుడు లేకుండా చేస్తారు. యజమానికి విరుద్ధంగా ఉండరు. సమ్మెల సమయంలో తమ డిమాండ్లను బిగ్గరగా చెబుతారు. తన వేతనాల గురించి మాత్రమే ఆలోచించరు.

తన సభ్యులందరి గురించి ఆలోచిస్తారు." అంతేకాదు "సమ్మె కార్మికులకు యజమానుల బలం ఏమిటో, కార్మికుల బలం ఏమిటో అనుభవం నుండి బోధిస్తుంది. ఇది వారి స్వంత యజమాని గురించి మాత్రమే ఆలోచించ కూడదని ప్రభుత్వ యంత్రాంగం గురించి ఆలోచించేటట్లు చేస్తుంది. వేతనాలలో పెరుగుదలను ఇవ్వడానికి నిరాకరించి నప్పుడు కార్మికులు ప్రతిఘటిస్తే, ఆ వేలాది మందిని విధుల నుండి బయటకు నెట్టేందుకు కూడా యాజమాన్యం, ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి. పెట్టుబడిదారీ వర్గం మొత్తం కార్మికవర్గానికి శత్రువు అని, తమ ఐక్య కార్యాచరణపై మాత్రమే ఆధారపడాలని కార్మికులు స్పష్టంగా గుర్తిస్తారు%్ఖా%.సమ్మె వర్గ పోరాట పాఠశాల" లాంటిదని లెనిన్ బోధించారు. నేటి సమ్మెల అనుభవం ఇదే విషయాన్ని మరింతగా రుజువు చేస్తున్నది. "కార్మికులు తగినంత వర్గ స్పృహతో ఉన్నచోట మాత్రమే సమ్మెలు విజయవంతం అవుతాయి. సమ్మెకు అనుకూలమైన క్షణాన్ని ఎంచుకోగలుగుతారు" అన్నాడు. లెనిన్ యొక్క పై బోధనల నుండి మనం నేర్చుకోవలసిన గొప్ప పాఠం సమ్మెలో కార్మికులను సమీకరించడానికి సన్నాహక ప్రచారాలు, వర్గ స్పృహ, దృఢ నిశ్చయం, దృఢ సంకల్పాన్ని కలిగించడం ఒక ముఖ్యమైన వర్గ కర్తవ్యమని గుర్తించడం. సమ్మెను అణచివేయాలని చూస్తున్న యాజమాన్యాలు, ప్రభుత్వాల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలి. సమ్మె చేస్తున్న కార్మికులకు వర్గ స్పృహతో ఆయుధాలు కల్పించకుండా, దీర్ఘకాలిక లక్ష్యమే కాదు, స్వల్పకాలిక లక్ష్యాలను కూడా సాధించే పోరాటాన్ని కార్మిక ఉద్యమం ముందుకు తీసుకెళ్లలేదు, ఈ వర్గ చైతన్యం బయటి నుండి కల్పించాలి. అందుకు కార్మికవర్గ పార్టీ తన యావత్ శక్తిని కేంద్రీకరించాలి.ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో దోపిడి తీవ్రత మరింతగా పెరిగిపోతుంది. కార్మికుల హక్కులను కాపాడడం, వేతనాలు, సౌకర్యాలు కల్పించడంలో పెట్టుబడిదారులకు ఆదర్శ యజమానిగా ఉండాల్సిన ప్రభుత్వాలే కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. సమ్మె హక్కును హరించివేయడం లేదా సమ్మె డిమాండ్లను అంగీకరించకుండా కార్మిక ఉమ్మడి బలాన్ని అణచివేయడం ఈ విధానాల సారం. అందుకు ప్రతిగా విశాల కార్మిక, కర్షక పోరాటాలు అనివార్యం. వాటిని సమర్థవంతంగా నిర్వహించడమే లెనిన్‌కు మనం అర్పించే నిజమైన నివాళి.

# మోసపూరిత ప్రచారం

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు నాగులో నాగన్న అని సగటు జీవి ఈసురోమంటుంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు, దళారీలకు సూపర్ లాభాలు సాధించి పెట్టే పనిలో నిమగ్నమైంది. ఆర్థిక వ్యవస్థ 2027 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, వృద్ధి రేటు పరవళ్లు తొక్కుతోందన్నట్టుగా మోడీ సర్కార్, దాని అధీనంలోని ప్రచార బాకాలు మోత మోగిస్తున్న తరుణంలో దేశ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితికి దర్పణం పట్టే కొన్ని చేదు నిజాలు బయటకొస్తున్నాయి. గత సంవత్సరం నవంబరులో దేశ పారిశ్రామికాభివృద్ధి ఎనిమిది నెలల కనిష్ట స్థాయికి అంటే 2.4 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం గత డిసెంబరులో నాలుగు నెలల గరిష్ట స్థాయికి అంటే 5.69 శాతానికి ఎగబాకింది. ముఖ్యంగా ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సగటు జీవి చేసే ఖర్చులో ఎక్కువ భాగం ఆహారంపైనే వెచ్చిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బియ్యం, వంట నూనెలు, పప్పులు, కూరగాయలు, గుడ్లు వంటి నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుని నడ్డి విరుస్తున్నాయి. వినియోగదారుల ధరల సూచీ ప్రాతిపదికన అంచనా వేసిన ద్రవ్యోల్బణనాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరింది. ధరల రిటైల్ ద్రవ్యోల్బణం బేసిక్ పాయింట్లు పెరిగి 5.69 శాతానికి చేరింది. గత నవంబరులో 8.70శాతంగా ఉన్న ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం, డిసెంబరు నాటికి 9.53%కి పెరిగింది. జాతీయ సగటుతో పోలిస్తే గత రాష్ట్రాలలో అధిక ద్రవ్యోల్బణ రేటు నమోదైంది. భారతీయుల సగటు జీవన వ్యయం (ద్రవ్యోల్బణం) 5.69 శాతానికి చేరుకుంది. ఒడిషాలో 8.73 శాతం, గుజరాత్‌లో 7.07 శాతం, రాజస్థాన్‌లో 6.95 శాతం పెరిగింది. పప్పుల ధరలు 43 నెలల గరిష్టస్థాయికి 20.7 శాతానికి పెరిగాయి. 2022 డిసెంబర్‌తో పోలిస్తే ప్లేట్ (థాలీ) భోజనం ధర 12 శాతం పెరిగిందని తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. బిజెపి ప్రభుత్వం వర్గ నైజాన్ని తెలుసుకోడానికి ఇదొక తిరుగులేని ఉదాహరణ.పారిశ్రామిక రంగం విషయానికొస్తే గత నవంబర్‌లో పారిశ్రామిక వృద్ధి 1.2 శాతమే నమోదైంది. వినియోగ వస్తువుల ఉత్పత్తి 5.4 శాతం తగ్గింది. కోవిడ్ మహమ్మారి రెండోసారి విరుచుకుపడిన ఇంత దారుణమైన వృద్ధిరేటు ఇదే. ఈ పరిణామాలకుతోడు కేంద్రం ఉపాధి హామీ చట్టం అమలులో సవాలక్ష నిబంధనలు పెడుతూ ఉసురుతీస్తోంది. పట్టణాల్లోనూ ఉపాధి దొరక్క కాయకష్టం చేసుకునే కూలీలు తిరిగి పల్లెలకు వలస వచ్చే పరిస్థితి, ఈ రివర్స్ వలసలతో గ్రామాల్లో ఉపాధి హామీపై ఒత్తిడి పెరిగింది. పెరిగిన డిమాండ్‌కు తగినట్టుగా ఉపాధి హామీకి




కేంద్రం నిధులు పెంచాల్సింది పోయి, ఎడాపెడా కోతలు పెడుతున్నది. ఫలితంగా నిరుద్యోగిత గత నలభై ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరింది. కుటుంబాల నికర ఆర్థిక పొదుపు మొత్తాలు గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా జిడిపిలో 5.1 శాతానికి పడిపోయాయి. రిటైల్ రుణాలు గత ఆరేళ్లలో పెరిగి గత ఏడాది మార్చికి 51.7 లక్షల కోట్లకు చేరాయి. ఇది మొత్తం బ్యాంకు రుణాల్లో 30 శాతంగా ఉన్నాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని, దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ గణాంకాలు బట్టబయలు చేశాయి. దేశంలో విదేశీ పెట్టుబడులు 3,800కోట్ల డాలర్ల నుండి 1300కోట్ల డాలర్లకు క్షీణించాయి. జి-20 కూటమిలో తలసరి ఆదాయం అతి తక్కువగా ఉన్న దేశం భారత్ అన్న విషయాన్ని మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దాచిపెడుతోంది.

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో 25 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు పన్నుల మినహాయింపు రూపంలో కట్టబెట్టింది. కార్పొరేట్లకు పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల దేశంలోకి పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయని, ఉపాధి పెరుగుతుందని ప్రభుత్వం చేసే వాదనలో ఏమాత్రం పసలేదని క్షేత్ర స్థాయిలో అనుభవం తెలియజేస్తున్నది. అయినా ప్రభుత్వ ధోరణిలో మార్పు లేదు. ప్రభుత్వం బడా కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చే బదులు చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చేయూతనిస్తే ఆర్థిక వ్యవస్థకు అది ఎంతో మేలు చేకూర్చుతుంది. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్లీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్‌లోకి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్‌లో సరుకులకు గిరాకీ పెరగడానికి దోహదపడుతుంది. అదే బడా కార్పొరేట్లకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తే అందులో ఎక్కువభాగం కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో ఉండిపోతుంది. మార్కెట్‌లో డిమాండ్ పెరగడానికి అది ఏ విధంగానూ దోహదపడదు. ధరలను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఇందుకు అది అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలే కారణం. కార్పొరేట్, కమ్యూనల్ అనుకూల విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి.

# గర్భిణి స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు

సత్యమేవ జయతే

తీసుకోవలసిన జాగ్రత్తలు : ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారము అనగా ఎక్కువపాలు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు వగైరా తీసుకోవాలి . మొదటి ఆరునెలలు .... నెలకొకసారి, ఏడు -ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు, తొమ్మిదోనెలలో వారానికొకసారి వైద్యపరీక్షలు అవసరము . సొంతముగా మందులు వాడడము, ఎక్సరేలు తీయించుకోవడము చేయకండి . ఎత్తు మడమల చెప్పులు వాడకండి, గర్భం ధరించిన స్త్రీలు నిత్యం సంతోషంగా ఉండాలి. దీంతో పుట్టబోయే శిశువు కూడా అలాగే ఉంటుంది. మొదటి మూడునెలలు, చివరి నెలలో దూరప్రయాణాలు, కారు స్కూటరు నడపడము, చేయరాదు . రాత్రులు 8-10 గంటలు, పగలు 1 గంట నిద్ర లేదా విశ్రాంతి తీసుకోవాలి . నిద్రపోవునపుడు ఒక ప్రక్కకు (వీలైతే ఎడమ వైపు) తిరిగి పడుకోవాలి . స్త్రీలు గర్భము దాల్చిన మూడు మాసముల తరువాత, ప్రసవించిన మూడు మాసముల వరకు యోగ విద్యనభ్యసించ రాదు. ఉదయము నడక మాత్రము చేయవలయును. ధనుర్వాతం బారినుండి రక్షణ కోసము టెటనస్ టాక్సాయిడ్ ఇంజక్షన్‌లు తీసుకోవాలి . రక్తస్రావము, ఉమ్మనీరు పోవడము, శిశువు కదలిక తగ్గినట్లు అనిపించినప్పుడు, కడుపు నొప్పి వచ్చినా డాక్టర్ని సంప్రదించాలి . గర్భవతులకు - పోషకాహారయ గర్భస్త సమయంలో ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తలు -

భారతదేశంలో, ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాలో స్త్రీ గర్భవతిగా లేని సమయంలోను, గర్భవతిగా ఉన్న సమయంలోను, ఒకే విధమైన ఆహారం తీసుకుంటున్నట్లు లెక్కల్లో తేలింది. బిడ్డకు, తల్లికి ఇద్దరికీ సరిపడా లేక ఎక్కువ ఆహారం తీసుకోవలసిన - అవసరం చాలా ఉంది.

నష్టాలుజి

ఋఋ

1. గర్భవతి తీసుకోవలసిన దానికంటే తక్కువ ఆహారం తీసుకోవటంవలన, తక్కువ బరువుతో శిశువు జన్మించడం - ఇది - తల్లీ/బిడ్డల మరణాలకు దారితీయటం ఎక్కువగా కనిపిస్తుంది. 2. శిశువు బరువు వృద్ధి చెందడంలోను, తల్లికికూడా కొవ్వు శరీరంలో పెరిగేటందుకు అదనపు ఆహారం చాలా దోహద పడుతుంది. 3. పాలిచ్చే తల్లులు (బాలింతలు) సంపూర్ణ ఆహారం తీసుకుంటే, శిశువుకు కావలసినంతగా పాలు వచ్చే అవకాశం ఉంటుంది.

గర్భవతికి కావలసిన ఆహారం

ఋఋఋఋఋఋ

గర్భవతి తీసుకొనే ఆహారం పుట్టబోయే బిడ్డ బరువు పై ప్రభావం చూపుతుంది. గర్భవతికి 300 %ఖ్మిశ్రీ% (కాలరీల శక్తి ఎక్కువగా/అదనంగా 15గ్రా మాంసకృత్తులు/10గ్రా కొవ్వు పదార్థాలు అయిదు/ఆరు నెలల గర్భధారణ నుండి తిసుకోవలసిన అవసరం చాలా ఉంటుంది. గర్భవతులు, బాలింతలు తీసుకొనే ఆహారంలో, అధనపు కాల్షియం ఉండాలి. శిశువు ఎముకలు దంతాలు రూపు దిద్దుకోవటానికి, రొమ్ము పాలు పెరగటానికి ఇది చాలా అవసరం. గర్భస్థ దశలో ఇనుము లోపంతో వచ్చే రక్తహీనత, కాన్పు సమయంలో తల్లి మరణానికి దారి తీస్తుంది. శిశువు తక్కువ బరువుతో పుడతారు కనుక, ఇనుము ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవలసి ఉంటుంది.

గర్భవతులు ఆహారం విషయంలో

ఋఋఋఋఋఋఋ పాటించవలసినవి.

ఋఋఋఋ-

1. గర్భవతులు, బాలింతలు, అదనపు ఆహారం తప్పకుండా తీసుకోవాలి. 2. రోజుకు మూడు కన్నా ఎక్కువ పూటలు భోజనం చేస్తే మరీ మంచిది. . 3. ముడి ధాన్యాలు, మొలకెత్తిన ధాన్యాలు, పులిసిన ఆహారం (పెరుగు) అదనంగా తీసుకొవాలి. 4. పాలు/మాంసము/కోడిగుడ్లు తీసుకోవాలి. 5. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి . 6. మందులు వైద్యుని సలహా ప్రకారమే తీసుకోవాలి. 7. ఐరన్, ఫోలిక్ / కాల్షియాన్ని (ఎక్కువ 14-16 వారాల గర్భం నుంచి ప్రారంభించాలి, తల్లి పాలు ఇచ్చేంతవరకు పోడిగించాలి. 8. గర్భవతి, రోజూవారీ చేసుకొనే పనులలో నడక ఉండాలి, కాని ఎక్కువ బరువు పనులు చెయ్యరాదు, అదీ నెలలు నిండిన సమయంలో ప్రత్యేకంగా. 9. పోగాకు లేదా మద్యపానం అనగా (సారా, విస్కీ) లాంటివి సేవించరాదు. 10. టీ, కాఫీ తాగడంవలన, శరీరానికి కావలసినంత ఐరన్ అందదు, అందువలన భోజనం తరువాత, టీ / కాఫీ తీసుకొనరాదు. 11.అనవసరమైన భయం ప్రసవ సమయాన్ని కష్టతరము చేస్తుంది, గర్భము, ప్రసవము సృష్టిలో సర్వసాధారణ విషయాలని గుర్తుంచుకోండి. 12. భార్యా భర్తలు నిత్యమూ సంభోగము చేయవచ్చును . అతిగా సంభోగము చేయరాదు . 8-9 వ నెలలో పొట్టపైన ఒత్తిడి పడకుండా రతిలో పాల్గొనాలి . 13. గర్భము ధరించిన నుండి, బిడ్డకు పాలు ఇవ్వడం ఆపేంత వరకూ రక్తదానం చేయరాదు .

గర్భము ధరించిన స్త్రీ ఏవిధముగా ఉండాలి?

గర్భము ధరించిన స్త్రీ ముఖ్యముగా ఎల్లవేళలూ ప్రశాంతముగా వుండాలి.

1.మీ కుటుంబమందు ఆప్యాయత అనురాగము కలిగి వుండాలి .

2.నీతి కథలను చదువుతూ వుండాలి.

3.గర్భం ధరించిన స్త్రీలు నిత్యం సంతోషంగా ఉండాలి. దీంతో పుట్టబోయే శిశువు కూడా అలాగే ఉంటుంది.

గర్భిణులు నిద్రలో కొన్ని సమస్యలు-జాగ్రత్తలు : గర్భిణులు కంటినిండా నిద్రపోవటం ఎంతో అవసరం. అయితే గర్భం ధరించినపుడు శరీరంలో జరిగే మార్పులు నిద్రలో కొన్ని సమస్యలు సృష్టిస్తుంటాయి. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రాత్రిపూట హాయిగా నిద్రపోవటానికి వీలుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

గర్భిణులు మూడోనెల నుంచి ఎడమ వైపు తిరిగి పడుకోవాలి. ఎక్కువ సేపు వెల్లకిలా పడుకోకుండా చూసుకోవాలి.

పగలు సాధ్యమైనంత ఎక్కువగా ద్రవాలు తీసుకోవాలి. అయితే రాత్రిపూట వాటిని పరిమితం చేయాలి-లేకపోతే ఎక్కువసార్లు మూత్రవిసర్జన నిద్రలేమికి దారి తీయును. .

కారం తక్కువగా ఉండే పదార్థాలు తినాలి. ఛాతిలో మంట పుట్టించే మసాలా ఆహారాన్ని మానెయ్యటమే మంచిదిఛాతిలో మంట నిద్రరానివ్వదు ..

పడుకునేటప్పుడు గర్భిణుల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన దిండ్లు వాడుకోవాలి. అవి అందుబాటులో లేకపోతే మరో దిండును మోకాళ్ల మధ్య పెట్టుకొని పడుకోవచ్చు.

పగటిపూట వీలు చేసుకొని కాసేపు కునుకు తీయాలి. నిద్ర బాగా పట్టేందుకు మనసును ప్రశాంతంగా ఉంచే పద్ధతులు పాటించాలి.

నిద్రలేమితో బాధపడుతుంటే తప్పకుండా డాక్టరుకు చూపించుకోవటం మరవరాదు.

తల్లులకు పౌష్టికాహారం

తల్లులకు పౌష్టికాహారం అనుబంధ పోషకాహారం అంటే తల్లిపాలలో పాటుగా 6 నెలలు నిండినప్పటి నుండి పిల్లలకు ఇచ్చే అదనపుఆహారం. తల్లి పాలతో పాటు ఎదుగుతున్న పిల్లలకు అనుబంధ పోషకాహారం ఎంత అవసరమో, అలాగే తల్లలకూ పోష్టికాహారం అత్యంత ఆవశ్యకం.

పోషణ మానవుల మౌలిక అవసరాలలో ఒకటి. ఆరోగ్యకరమైన జీవితానికి తప్పనిసరి కూడా. పెరుగుదల, వికాసం, చురుకైన జీవితానికి సరైన ఆహారం జీవితం యొక్క తొలిదశ నుండే అవసరం.స్త్రీ గర్భం ధరించిన నాటి నుండి తొలి దశగానే పరిగణించాలి. తల్లి తీసుకొనే జాగ్రత్తలు బిడ్డకి ఎంతగానో మేలు చేస్తాయి.శరీర ధర్మపరంగా, పోషణపరంగా కూడా, గర్భంతో ఉన్న సమయం చాలా కీలకమైనది. గర్భంతో ఉన్నప్పుడు తన శరీరంలో క్రొవ్వు నిలువలను పెంచడం ద్వారా స్త్రీ పోషణ అవసరాలను తీర్చుకొనేందుకు తయారవుతుంది. తగినంత పాలను ఉత్పత్తి చేసేందుకు, తన ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు, పాలిచ్చే తల్లికి అదనపు ఆహారం అవసరమవుతుంది గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు ఆహారం అదనంగా ఎందుకు కాలాలి ? శరీర ధార్మికపరంగా, గర్భంతో ఉన్న సమయం పలురకాల అవసరాలను ఎదుర్కొనవలసిన పరిస్థితిని కలిగిస్తుంది. భారతదేశంలోని



పేదవర్గానికి చెందిన స్త్రీలు తీసుకొనే ఆహారాన్ని పరిశీలిస్తే గర్భానికి ముందుగానీ, గర్భంతో ఉన్నప్పుడుగానీ, ఆ తరువాత పాలిచ్చే సమయంలోగాని, వాళ్ళ ఆహారం దాదాపు ఒకే విధంగా ఉంటున్నట్లు గుర్తించారు. ఆ కారణంగా విస్తృతమైన లోప పోషణ ఏర్పడి, శిశువులు తక్కువ బరువుతో పుట్టడానికి, ఎక్కువ సంఖ్యలో మాతృ మరణాలు సంభవించడానికి దారితీస్తోంది. శిశువు తగిన బరువుతో పుట్టడానికి, తల్లి శరీరంలో తగిన క్రొవ్వు నిలువలు చేరడానికి, గర్భిణీ స్త్రీకి అదనపు ఆహారం అవసరమవుతుంది అలాగే, పాలిచ్చే తల్లులకు కూడా తాము మంచి పోషక విలువలుండే పాలను తగినంత తయారు చేయడానికి తమ ఆరోగ్యం కాపాడుకొనేందుకు అదనంగా పోషకాలు కావాలి.

ఏ పోషకాలను ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి ?

గర్భిణీగా ఉన్న సమయం సగం గడిచేసరికి, స్త్రీ యొక్క ఆహారంలో అదనంగా 300 కేలరీలు, 15 గ్రా!!ల మాంసకృత్తులు, 10గ్రా. క్రొవ్వు రోజూ చేర్చాలి. పాలిచ్చే సమయంలో రోజుకు 500 కేలరీలు, 25గ్రా. మాంసకృత్తులు, 25గ్రా. క్రొవ్వు ఎక్కువగా కావాలి. ఈ ప్రత్యేక పరిస్థితులలో, కొన్ని సూక్ష్మపోషక పదార్థాలు కూడా ఎక్కువగా అవసరమవుతాయి. గర్భస్థ సమయమంతట, ఫోలిక్ యాసిడ్ తీసుకొనడం ద్వారా శిశువు అవలక్షణాలతో పుట్టే ప్రమాదం తగ్గడం, ఎక్కువ బరువుతో పుట్టడం లాంటి లాభాలుంటాయి. ఎర్ర రక్తకణాల తయారీకి కావలసిన అవసరాలను తీర్చేందుకు తల్లికి, ఆమెలో పెరుగుతున్న బిడ్డకు కూడా ఇనుము ధాతువు అవసరముంటుంది. బిడ్డ పళు ౖ, ఎముకలు బాగా తయారుకావడానికి, తల్లిపాలలో కాల్షియం స్థాయి పెరిగి తద్వారా ఆమెకు ఆస్టియోపొరొసిస్ రాకుండా ఉండడానికి కాల్షియం స్థాయి అవసరం. అలాగే తగినంత అయొడిన్ తీసుకోవడం వల్ల పెరుగుతున్న పిండానికి తరువాత బిడ్డకు సరియైన మానసిక ఆరోగ్యం ఏర్పడుతుంది. బిడ్డ సవ్యంగా పెరిగి ఆరోగ్యంగా ఉండడానికి పాలిచ్చే సమయంలో తల్లికి విటమిన్-ఎ కావాలి. ఇవే కాకుండా, విటమిన్ %-%బి, సి-విటమిన్లను పాలిచ్చే తల్లి తీసుకోవాలి.

అదనపు పోషక అవసరాలను

గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు ఎలా తీర్చుకోవాలి ?

గర్భిణీ స్త్రీ తన, తనలో పెరుగుతున్న పిండానికి అవసరమైన పోషకాలు అందేలా పలు విధాలైన ఆహార పదార్థాలనుతినాలి. అలాగే పాలిచ్చే తల్లుల ఆహారం కూడా శిశువు పెరుగుదలకు, తమ ఆరోగ్యానికి కావసిన పోషక పదార్థాలను అన్నింటిని అందించేలా ఉండాలి. వాళ్ళ ఆహార పద్ధతులు అన్నింటిని అందించేలా ఉండాలి. వాళ్ళ ఆహార పద్ధతులు ప్రత్యేకించి మార్చుకోవలసిన అవసరం లేదు. తీసుకొనే ఆహార పదార్థాల మోతాదును ఎక్కువ చేయడం, ఎక్కువసార్లు తినడం అవసరం. ఆమె చాలా ఎక్కువ శాతం శక్తిని (సుమారు 60%) బియ్యం, గోధుమలు, చిరుధాన్యాల నుండి సంపాదించుకోవచ్చు. వంటనూనెలు శక్తిని, పోలీ అన్ శాచ్యురేటేడ్ ఫ్యాటీ యాసిడ్లల చాలా ఎక్కువగా కలిగి ఉంటాయి. మంచి నాణ్యమైన మాంసకృత్తులు పాలు, చేపలు, మాంసం, కోడి మాంసం, గ్రుడ్ల నుండి లభిస్తాయి. కాని గింజధాన్యాలు, పప్పులు, కాయలను సరియైన నిష్పత్తులలో వాడినప్పుడు కూడా మంచి మాంస కృత్తులను పొందవచ్చు. ఆయా కాలాల్లో దొరికే కూరగాయలు, ముఖ్యంగా ఆకుకూరలు, పాలు, తాజా పళ్ళ ద్వారా ఖనిజాలు, విటమిన్లు అవసరాలకు తగినంత పొందవచ్చు. శరీరానికి ఇనుము యొక్క అందుబాటు పులియబెట్టిన పదార్థాలు, మొలకెత్తిన పప్పులు, విటమిన్-సి అధికంగా ఉండే ఆహారపదార్థాలు, పుల్లటి పళ్ళ ద్వారా ఎక్కువచేసుకోవచ్చు. శరీరానికి కాల్షియం బాగా అందటానికి పాలు మంచి ఆహారంగా పనిచేస్తాయి సమతుల ఆహారం ద్వారా పోషకాలలో చాలావాటిని సంపాదించుకోగలినప్పటికీ, గర్భిణీ, స్త్రీలు, పాలిచ్చేతల్లులు అదనపు పోషకాలను-ఇనుము, పోలిక్ యాసిడ్, విటమిన్-బి12, కాల్షియం విడిగా తీసుకోవలసిన అవసరం ఉంటుంది.

అదనంగా మరే జాగ్రత్తలు తీసుకోవాలి

స్త్రీ గర్భిణీగా ఉన్నప్పుడు పోషకాహారాన్ని అదనంగా తీసుకొంటూ ఉంటే ఆమె 10-12 కిలోల మేరకు బరువు పెంచుకోగలుగుతుంది. దస్త్రం:పీచుపదార్థంఎక్కువగా ఉండే నిండు గింజ ధ్యాన్యాలు, పప్పులు, కూరగాయలను తీసుకొంటూ మలబద్ధకం రాకుండా చూసుకోవాలి. రోజుకు 8-12 గ్లాసుల నీటితో సహా ఎక్కువగా ద్రవాలను త్రాగాలి. గర్భకాలంలో అధిక రక్తపుపోటు, ప్రీ ఎక్లాంప్సియా వంటి రుగ్మతలను రాకుండా చూసుకోవలసి వచ్చినప్పటికి, ఉప్పును మాత్రం తగ్గించరాదు. కాఫీ టీ లాంటి కెఫిన్ కలిగిన పానీయాలను ఎక్కువగా తీసుకొంటే పిండం పెరుగుదల దెబ్బ తింటుంది. అందుకే వాటిని ఎక్కువగా తీసుకోరాదు.ఆ విధంగా ఆహారపరమైన జాగ్రత్తలు తీసుకోవడానికి తోడు శరీర బరువు పెరుగుదల, రక్తపుపోటు, రక్తహీనత పరిస్థితి మొదలైనవి పరిశీలనలో ఉంచుకోవడానికి గర్భిణీ స్త్రీ తరచు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఆ పైన టెటనెస్ టాక్సాయిడ్ ఇంజక్షను తీసుకోవాలి. తగిన శరీర వ్యాయామం, రోజులో 2-3 గంటల విశ్రాంతి ఆమెకు అవసరం. వైద్యుని సలహా లేకుండా గర్భిణీ స్త్రీ ఎలాంటి మందులు తీసుకోరాదు. ఎందుకంటే కొన్ని గర్భస్థ పిండానికి, శిశువుకు హాని కలిగిస్తాయి. పొగ త్రాగడం, పొగాకు నమలడం, మద్యం సేవించడం పనికిరాదు. ఆహారాన్ని గురించిన నిషిద్ధాలు పాటించకుండా చేయాలి.గర్భవతిగా ఉన్నప్పుడు, పాలిచ్చే కాలంలో ఆహారాన్ని ఎక్కువగా తినాలి. గింజధాన్యాలు (నిండువి), మొలకెత్తిన పప్పులు, పులియబెట్టిన ఆహారపదార్థాలను ఎక్కువగా తినాలి. పాలు, మాంసం, గ్రుడ్లను తినాలి. పాలి, మాసం, గ్రుడ్లను తీసుకోవాలి. కూరగాయలు, పళ్ళను ఎక్కువగా తినాలి. అపనమ్మకాలను, ఆహారం విషయంలో నిషిద్ధాలను మానాలి. మధ్యం, పొగాకును వాడవద్దు. డాక్టరు వాడమని సిఫార్సు చేసినప్పుడే మందులను వాడాలి. గర్భిణీగా ఉన్నప్పుడు 14-16 వారాల నుండి క్రమం తప్పకుండా ఇనుము, ఫోలేట్, కాల్షియం తీసుకొంటూ బిడ్డకు పాలిచ్చే సమయంలో కూడా వాటిని అలాగే తీసుకోండి. ఫోలేట్ పుష్కలంగా ఉన్న ఆహారపదార్థాలను తినండి హిమోగ్లోబిన్ తయారయ్యేందుకు ఫోలిక్ యాసిడ్ తప్పకుండా కావాలి. ఫోలిక్ యాసిడ్ లోపం మాక్రోసైటిక్ రకం అనీమియా (రక్తహీనత) కు దారి తీస్తుంది. గర్భిణీ స్త్రీలకు ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా కావాలి. గర్భిణీ సమయంలో 100 ఐరన్ ఫోలిక్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలి. అదనంగా ఫోలిక్ యాసిడ్ తీసుకోవడం వల్ల బిడ్డ ఎక్కువ బరువుతో పుట్టి, పుట్టుకతో వచ్చే అవలక్షణాలు తగ్గుతాయి. ఆకుకూరలు, పప్పులు, పప్పుదినుసులు, కాయలు, కాలేయం, ఫోలిక్ యాసిడ్ ను ఎక్కువగా అందిస్తాయిఇనుము ధాతువు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి హిమోగ్లోబిన్ ఏర్పడడానికి, మానసిక క్రియలకు, శారీరక రక్షణ వ్యవస్థకు, ఇనుము ధాతుకు అవసరమవుతుంది. ఇనుము లోపం అనీమియా (రక్తహీనత) కు దారి తీస్తుంది. ఇనుము లోపం ప్రత్యేకించి పునరుత్పత్తి దశలో ఉన్న స్త్రీల లోను, పిల్లల్లోనూ సాధారణంగా కనిపిస్తుంది. గర్భస్థ



దశలో ఇనుములోపం ఉంటే, అది తల్లుల మరణాలను శిశువులు తక్కువ బరువుతో పుట్టే సంఘటనలను ఎక్కువ చేస్తుంది. ఆ లోపం వల్ల పిల్లలు ఇన్ పెక్షన్ లకు (సంక్రమణ వ్యాధులకు) గురికావడం, మానసిక గ్రాహకశక్తి మందగించడం ఎక్కువవుతుంది. పప్పులు, లెగ్యుమ్ జాతికి చెందిన పదార్థాలు, ఎండబెట్టిన పళ్ళు, పచ్చని ఆకుకూరల్లో ఇనుము ఉంటుంది. మాంసం, చేపలు, కోళ్ళ ఉత్పత్తుల నుండి కూడా ఇనుమును పొందవచ్చు. విటమిన్ %-% సి బాగా కలిగి ఉన్న ఉసిరిక, జామ, నారింజ, ఇతర పుల్లరకం పళ్ళు శరీరం ఇనుమును గ్రహించడాన్ని మెరుగు పరుస్తాయి. శాకాహార పదార్థాల నుండి ఇనుమును శరీరానికి తక్కువగా అందుతుంది. అదే జంతు సంబంధ ఆహార పదార్థాల నుండి ఎక్కువగా అందుతుంది. టీ లాంటి పానీయాలు ఆహారంలోని ఇనుముతో కలిసిపోయి, శరీరానికి ఇనుము అందకుండా చేస్తాయి. అందుకే అలాంటి పానీయాలను భోజనానికి ముందు, భోజనం చేస్తున్నప్పుడు లేదా భోజనమైన వెంటనేగాని పుచ్చుకోరాదు.

శిశువులకు 6 నెలలు వయస్సు నిండగానే అదనపు ఆహార పదార్థాలను ఇవ్వాలి శిశువులకు 6 నెలలు వయస్సు దాటిన తరువాత తల్లి పాలొక్కటే చాలవు. 6 నెలలు నిండగానే తల్లిపాలతో పాటు ఇతర ఆహార పదార్థాలను ఇవ్వడం మొదలుపెట్టాలి. అదనపు ఆహారం తగినంతగా ఇవ్వడంవల్ల చిన్నపిల్లల్లో లోప పోషణను నిరోధించవచ్చు. బిడ్డకు పై ఆహారాన్ని తయారుచేయడంలోనూ, తినిపించడంలోనూ, పరిశుభ్రతను పాటించాలి. లేకుంటే అది విరోచనాలకు దారి తీస్తుంది. శిశువుకు తల్లిపాలు ఉత్తమమైన ఆహారం అని అందరూ ఒప్పు కొంటారు. అదృష్టవశాత్తు మనదేశంలో గ్రామాల్లో చాలామంది తల్లులు ఎక్కువకాలం పాటు తమ పాలను పిల్లలకు త్రాగిస్తారు. నిజానికి ఇది మనదేశపు పిల్లలకి ఒక వరమనే చెప్పాలి. ఎందుకంటే అలాకాని పక్షంలో వారిలో లోపపోషణ ఎంతో ఎక్కువగా ఉండి ఉండేది. కాని బిడ్డలు తమంతట తాముగా ఆహారాన్ని తీసుకొని తినే వయస్సు వచ్చేదాకా వాళ్ళకు తల్లిపాలొక్కటే చాలునన్న ఉద్దేశంతో పిల్లలకు ఒక ఏడాది వయస్సు వచ్చినా వాళ్ళకు తల్లిపాలు మాత్రమే కొందరు తల్లులు ఇస్తుంటారు. దానివల్ల చిన్నపిల్లల్లో లోపపోషణ ఏర్పడుతుంది. ఇక పనికి వెళ్ళే తల్లులు బయట పనికి వెళ్ళాలి గనుక వాళ్ళ పిల్లలకు ఎక్కువకాలం పాలు ఇవ్వలేకపోతున్నారు.

అదనపు ఆహారమంటే ఏమిటి ?

పాలవంటి ద్రవ ఆహారపదార్థాలు కావచ్చు లేదా జారుడు ద్రవంగా వుండే పాయసం కావచ్చు, లేదా ఒక ఏడాది బిడ్డల విషయంలోనైతే, అన్నంలాంటి ఇతర ఘనాహారాలు కావచ్చు.

అదనపు ఆహారాన్ని ఎందుకు వాడాలి ?

పుట్టిననప్పుడు శిశువుకు తల్లిపాలు ఒక్కటే చాలు. శిశువు పెరిగే కొద్దీ, క్రమంగా అన్ని పోషకపదార్థాల అవసరాలు ఎక్కువవుతాయి. అదే సమయంలో క్రమేపి, తల్లిపాల పరిమాణం తగ్గుతూ ఉంటుంది. పెరుగుతున్న పోషక అవసరాలు, తగ్గుతున్న తల్లిపాలు ఈ రెండు కారణాల వల్ల బిడ్డకు లభించే పోషక పదార్థాలు తగ్గుతాయి. మామూలుగా ఈ పరిస్థితి బిడ్డకు 6 నెలలు వయస్సు వున్నప్పుడు ఏర్పడుతుంది. అందుకే అలాంటప్పుడు శిశువుల పెరుగుదల తగిన విధంగా ఉండాలంటే 6 నెలలు వయసు నిండినప్పటి నుండి తల్లిపాలతో పాటు అదనంగా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వాలి.

ఇంట్లో తయారైన వంటకాలు అదనపు పోషకాహారంగా పనికివస్తాయా ?

మామూలుగా వాడే ఆహారపదార్థాలను ఉపయోగించి తక్కువ ఖర్చుతో అదనపు ఆహారాన్ని తయారు చేసుపోవచ్చు. వాటి తయారీలో బియ్యం, గోధుమ, రాగులు, జొన్న, సజ్జల వంటి తృణధాన్యాలు, పప్పు దినుసులు, వేరుసెనగ (పల్లీ) కాయలు, నువ్వులు వంటి నూనె గింజలు, వేరుసెనగ నూనె, నువ్వులనూనె వంటి వంటనూనెలు, చక్కెర బెల్లం లాంటివాటిని ఉపయోగించవచ్చు. అలాంటి ఆహారపదార్థాలు లోపపోషణతో బాధపడే పిల్లలతో సహా అందరు శిశువులు సులభంగా జీర్ణించుకొంటారు. మార్కెట్లో వాణిజ్యపరంగా దొరికే ఆహార పదార్థాలు మాత్రమే పుష్టినిస్తాయన్న అభిప్రాయం సరియైనది కాదు.

శిశువులకు అదనపు ఆహారాన్ని తయారుచేయడంలో ముఖ్యసూత్రాలు ఏవి ?

గింజధాన్యాలు, పప్పు-నూనె గింజలతోపాటు చక్కెర, బెల్లం చేర్చిన మిశ్రమాలు శిశువులకు చక్కని అదనపు ఆహారంగా ఉపయోగపడి, మంచి నాణ్యమైన మాంసకృత్తులను, తగినంత కేలరీలను ఇతర రక్షక పోషకాలను అందిస్తాయి. శిశువులు ఎక్కువ పరిమాణంలో ఆహారాన్ని తీసుకొనలేరు కనుక తక్కువ బరువుతో శక్తిసాంద్రత అధికంగా ఉండే క్రొవ్వు, చక్కెరను వారి ఆహారంలో వాడాలి. తక్కువ ఖర్చుతో విటమిన్లు, ఖనిజాలను అందించే ఆకుకూరలను కూడా అదనపు ఆహారం తయారీలో వాడవచ్చు. కాని ఈ విషయంలో ఒక జాగ్రత్త తీసుకోవాలి. ఆకుకూరలను వండే ముందు శుభ్రంగా కడగాలి. లేకుంటే శిశువులకు విరేచనాలు రాగలవు. అసలు ఆకుకూరలలోని ఫైబర్ (పీచు పదార్థం) కారణంగానే పిల్లల్లో నీళ్ళ విరేచనాలు రావచ్చు. ఆకుకూరల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది కనుక, మొదటి నెలల్లో ఉడికించిన ఆకుకూరల రసం మాత్రమే ఆహారంలో వాడడం మంచిది. క్రమంగా శిశువుల ఆహారంలో వేరువేరు కూరలు, పళ్ళను ప్రవేశపట్టాలి. వాడే పదార్థాలను బాగా ఉడికించి, గుజ్జుగా చేసి తినిపించాలన్న విషయం మరచిపోకూడదు. కుటుంబం ఇవ్వగలిగితే మాంసం సూప్ ఇవ్వవచ్చు. దాదాపు ఒక సంవత్సరం వచ్చేసరికి బిడ్డకు కుటుంబ సభ్యులు తినే భోజన పదార్థాలను ఇవ్వవచ్చు.మొలకెత్తిన గింజధాన్యాల పిండిలో ఆల్ఫా ఆమలైజ్ ఎంజైమ్ లు ఎక్కువగా ఉంటాయి. వాటిని అమలైజ్ రిచ్ ఫుడ్ (ఎ.ఆర్.ఎఫ్) అంటారు. ఈ రకమైన ఆహారపదార్థాలు, గింజ ధాన్యాలను ఆధారంగా చేసుకొని తయారుచేయబడ్డ ఆహారం, ఆహారం యొక్క బరువును తగ్గించి పల్చగా చేస్తాయి. అందుకే ఎ.ఆర్.ఎఫ్. పిల్లలకు మొదట వాడే గంజి పాయసం లాంటి పదార్థాల శక్తి సాంద్రతను ఎక్కువచేసి, వాటి బరువును తగ్గిస్తుంది. తక్కువ ఖర్చుతో తయారైన అదనపు ఆహారానికి తల్లులు ఎ.ఆర్.ఎఫ్.ను చేర్చి వాటిని శిశువులకు సులభంగా జీర్ణమయ్యేలాగా చేయవచ్చు. ఎ.ఆర్.ఎఫ్.ను తల్లులు ఇంట్లో సులభంగా తయారుచేసుకోవచ్చు.అనుబంధ ఆహార కలుషితం కాకుండా ఉండడం కోసం వాటిని జాగ్రత్తగా తయారుచేసి నిల్వ చేయడం చాలా ముఖ్యం. చిన్నపిల్లలకు ఆహారం తినిపించడంలో వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్య పాత్ర పోషిస్తుంది. పరిశుభ్రతను పాటించనట్లయితే, పిల్లలకు, ఇన్ ఫెక్షన్లు సోకి అనుభంధ ఆహారం వల్ల మంచి కన్నా చెడే ఎక్కువగా జరుగుతుంది. అందువలన శిశువులకు ఆహారం తయారుచేసే సమయంలో దానిలో ఎంటువంటి క్రిమి కీటకాలు లేకుండా చూసుకోవాలి. శిశువులకు ఆహారం తయారుచేసేటప్పుడు ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి.

కంటికి కనిపించని క్రిములు, మురికి చేతుల నుంచి ఆహారంలోకి ప్రవేశిస్తాం. కనుక ఆహారం వండేటప్పుడు, తినిపించేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. గిన్నెలను బాగా రుద్ది తోమి కడగాలి. తడి లేకుండా తుడిచి మూతపెట్టి ఉంచాలి. వండడం వలన చాలా క్రిములు నశిస్తాయి. శిశువుల కోసం తయారుచేసే ఆహారపదార్థాలను బాగా ఉడికించడం వలన అందులో ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉండే నశిస్తుంది. వండిన తరువాత దానిని వీలైనంత కొద్ది మొత్తంలో బయట ఉంచాలి. మిగిలిన ఆహారాన్ని మూతపెట్టిన పాత్రలో ఉంచి దుమ్ము, ఈగలు దరి చేరకుండా చూడాలి. వండిన ఆహారాన్ని ఉష్ణ వాతావరణంలో ఒకటి రెండు గంటల కన్నా ఎక్కువసేపు ఉంచకూడదు. వాటిని రిఫ్రిజిరేటర్లో పెట్టేయాలి. తల్లి తనను తాను సంరక్షించుకుంటూ, బిడ్డను సంరక్షించాలి. దానికి కుటుంబ వ్యక్తులు, సంబంధింత కార్యకర్తలు, అధికారులు, ప్రజాసంస్థల వారు తోడ్పడాలి. సరైన ఆహారం, బిడ్డలకు సకాల అనుబంధ పోషకాహారం జాతి ఆరోగ్యానికి, ప్రగతికి కీలకం అని అంగన్వాడి కార్యకర్తలు ప్రతి తల్లికి తెలియజెయాల్సిన బాధ్యతగా గుర్తించినప్పుడు పిల్లల్లో పోషకలోపాన్ని అరికట్టగలం.

గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు వాడకూడని మందులు

ఈ ఆధునిక వైద్యయుగంలో మాత్రలు, సూదులు, టానిక్లు ఒక విధంగా చూస్తే వరం లాగా, మరోరకంగా చూస్తే శాపం లాగా కనిపిస్తుంటాయి. టైఫాయుండ్, మలేరియా, క్షయ, గుండెపోటు లాంటి విషమ వ్యాధుల నుంచి మనవి కాపాడగలిగేవి ఈ మందులే. అలాగే విచక్షణ లేకుండా ఇష్టమొచ్చినట్లు వాడినప్పుడు మనల్ని భయంకరమైన సమస్యలకు గురిచేసేవీ ఈ మందులే. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు. పాలిచ్చే తల్లులు మందులు వేసుకోవం వలన జరగబోయే హాని గురించి తెలుసుకొందాం.

మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాలు

అధిక మోతాదులో విటమిన్లు- విటమిన్ %-% ఎ, డిల వల్ల మూత్ర నాళ వ్యవస్థ, మెదడు సరిగా ఎదగకపోవటం ఉంటుంది. విటమిన్ డి వల్ల అప్పుడే పుట్టిన బిడ్డ రక్తంలో కాల్షియం ప్రమాణం మారుతంది. దీనికి క్రొవ్వులో కరిగే శక్తి ఉంటుంది. కానీ నీళ్ళతో ఉండదు. దానితో ఇది మూత్రం ద్వారా బయటికి విసర్జించబడద

యాంటీబయాటిక్స్

పెన్సిలిన్: పాలిచ్చే సమయంలో తీసుకోవడం వల్ల పెన్సిలిన్ పాలద్వారా పాపకి చేరి పడకపోయే అవకాశం ఉంది. తల్లికి దీనివల్ల ఏ ఇబ్బందీ లేకపోతే గర్భిణీ సమయంలోనే తీసుకోవచ్చు. టెట్రాసైక్లిన్: పుట్టబోయే బిడ్డ దంతాలకు హాని చేస్తుంది. గర్భిణీ సమయంలో గానీ పాలిచ్చేటప్పుడుగానీ అస్సలు తీసుకోకూడదు. క్లోరిమ్ ఫెనికాల్ : అస్సలు వాడకూడదు. కడుపులో బిడ్డకు చాలా ప్రమాదకరం. సల్ఫానమైడ్: అప్పుడే పుట్టిన బిడ్డకు కామెర్లు రావచ్చు. సెప్ట్రాన్ / బాక్ట్రిన్ కూడా ఈ కోవలోకే వస్తాయి. సెప్ట్రామైసిన్, కనామైసిన్ : కడుపులోని శిశువు వినికిడి శక్తిని దెబ్బతీస్తాయి. మెట్రోనిడజోల్: గర్భిణీ సమయంలో వాడకూడదు. మరీ ముఖ్యంగా మొదటి నాలుగు నెలల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదు.

నొప్పి తగ్గించే మందులు

ఆస్ప్రిన్ (పాలిసైలేట్స్) : చాలా ఎక్కువ సమస్యలొచ్చే అవకాశం ఉంది కాబట్టి వాడకుండా ఉండటానికి ప్రయత్నించాలి. ఇబూప్రొఫెన్, ఆక్సిఫెన్ బుటాజోన్ (బ్రూఫిన్, కామ్ బి ఫ్లామ్) : గుండెకు సమస్యలొచ్చే అవకాశం ఉంది. పెథెడిన్, సుగాన్ రిల్: వీటికి తర్వాత అలవాటుపడే ప్రమాదం ఉంది. మార్ఫిన్: దీనిని ప్రసవ నొప్పులు మొదలైన తర్వాత ఇస్తారు. దానితో పుట్టబోయే బిడ్డ మగతగా ఉండొచ్చు. అలాగే తల్లికి కూడా మత్తుగా, వికారంగా ఉండి వాంతులవుతాయి. ఒక్కోసారి మార్ఫిన్ వల్ల నొప్పులు ఆగిపోయి గర్భాశయం కదలికలు, ప్రసవం ఆలస్యం అవుతుంది.

మత్తు కలిగించే మందులు

బార్ బిచ్యురేట్స్ (గారినాల్, లూమినాల్) : మూర్ఛవ్యాధి కోసం వాడతారు. దీనివలన కడుపులో బిడ్డకు తొర్రి (చీలిక పెదవులు) ఏర్పడవచ్చు. ప్రసవ నొప్పుల సమయంలో వాడితే గనుక బిడ్డ మీద ఆ ప్రభావం ఉంటుంది. డయాజెపామ్ (కాంపోజ్) : గర్భిణీ సమయంలో ప్రత్యేక పరిస్థితులోనే దీనిని ఇస్తారు. అయితే ఇది ఎంత మాత్రమూ సురక్షితం కాదు కనుక సాధ్యమైనంత వరకు వాడకుండా ఉండాలి. బిడ్డ శరీరంలో అవలక్షణం ఏర్పడే అవకాశం ఉంది. అలాగే నొప్పుల సమయంలో ఇస్తే బిడ్డ మగతగా ఉండే అవకాశం ఉంటుంది. హార్మోన్లు (ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్) : గర్భంలో ఉన్న శిశువుకు జనాంగంలో మగ లక్షణాలు వస్తాయి. డైథిల్-సిల్ బెస్ట్రాల్ (ఈస్ట్రోజెన్ హార్మోన్లు) ఆడ శిశువులు పుట్టిన ఇరవైయేళ్ళ తర్వాత వారిలో యోని కాన్సర్ కు కారణమౌతుంది. కార్టికో స్టెరాయిడ్స్: దీర్ఘకాలం ఉండే ఇన్ ఫెక్షన్లకి, ఉబ్బసానికి వాడతారు. దీనివల్ల కూడా తొర్రి పెదవులు వస్తాయి. థైరాయిడ్, మధుమేహం, రక్తపోటు కాన్సర్ మందులు, పరీక్షా పద్ధతుల్లో రేడియేషన్ కారకాలను ఉపయోగించటం %-% ఇవన్నీ కూడా తీవ్రస్థాయిలో ప్రమాదాన్ని కొనితెచ్చేవే. అందుకే వీటిని నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలోనే వాడాలి. లేదా పూర్తిగా వాడటాన్ని మానేయాలి.ప్రసవానంతరం ఆరు వారాలను (42 రోజులు) “ బాలింత కాలం “ అంటారు. ప్రతి స్త్రీ జీవితంలో బాలింతకాలం ఎంతో క్లిష్టమైనది. స్త్రీ బాలింత కాలంలో శారీరకంగా నీరసించి ఉంటుంది. ప్రసవపు పుండు ఆరని దశలో అంటు క్రిములు అవలీలగా ఆమె శరీరాన్ని ఆవరించే అవకాశం ఉంది. నీరసించిన శరీరం రక్తస్రావానికి, బాలింత అంటుకు తట్టుకోలేదు. ఈ సమయంలో ఆరోగ్య కార్యకర్త సహాయం, కుటుంబ సభ్యుల శ్రద్ధ, ఆప్యాయత స్త్రీ అవసరం

అధిక రక్తస్రావం, బాలింత జ్వరం, వాసనతో కూడిన యోని స్రావం వంటి తీవ్రపరిస్థితులు చాలా మందిలో వస్తాయి. ఇవి బాలింత అంటు వలన వస్తాయి. దాదాపు 10 శాతం మాతృమరణాలు దీనివలనే జరుగుతున్నాయి. బాలింతకు జ్వరం సాధారణమని తీసి వేయకూడదు. వెంటనే చికిత్స చేయించాలి. జ్వరంతోపాటు యోని స్రావాలు వాసన వస్తుంటే మరీ ప్రమాదం. ఆలస్యం అసలు చేయకూడదు.

బాలింత పర్యవేక్షణ

బాలింతకు జ్వరం ఉందని గుర్తించిన వెంటనే ఆసుపత్రికి పంపించాలి. అధిక రక్తస్రావం అవుతున్న, రక్తస్రావం వాసన వస్తున్నా, గుర్తించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. బాలింత సమయంలో ఆహారం, త్రాగునీటి ప్రాముఖ్యత గురించి తల్లికి, కుటుంబ సభ్యులకు అవగాహన పెంచాలి. తల్లీ బిడ్డలకు అంటు సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించమని చెప్పాలి.